సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

దిన పత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వటైజ్‌మెంట్స్
మరియు వార్త ల కోసం
సంప్రదించండి 9100900931

# సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
99493 60937,
9100900931

హైదరాబాద్, సంపుటి : 02 సంచిక : 01 ఎడిటర్ పాలగోని రాజేష్ మంగళవారం 21 -01-2025 పేజీలు : 8 వెల : 4-00

## సఫాయి అన్నకు సలాం కొట్టిన
# ఒకే ఒక్కడు కేసీఆర్

- కేసీఆర్ పాలనలో హ్యాపీగా కార్మికులు
- మూడుసార్లు జీతాలు పెంచిన దేవుడు కేసీఆర్
- అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచాం
- మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్,సాయి సూర్య
ఈ రాష్ట్రంలో పని చేసే కార్మికుల అభివృద్ధి కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. సఫాయి అన్న.. నీకు సలాం అన్న సీఎం ఈ దేశంలో ఎవరూ లేరు.. కేవలం కేసీఆర్ మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ హమాలీలు, ఆటో డ్రైవర్ల కోసమే కాదు.. అందరి

మిగతా 2లో



# దావోస్ చేసుకున్న
# సిఎం రేవంత్ బృందం

## పెట్టుబడులు లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం

హైదరాబాద్,సాయి సూర్య
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దావోస్ చేసుకుంది. ఆయనవెంట ఐటీశృాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ ఇతర ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని ఆదివారం రాత్రి దావోస్ పర్యటనకు బయలు దేరింది. దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా తెలంగాణకు ఉన్న సానుకూలతలను చాటి చెప్పి పెట్టుబడులను తెచ్చే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటనకు వెళ్లింది. పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా దావోస్ లో రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతుంది. ప్రపంచ అగ్రశ్రేణి పరిశ్రమలు, సంస్థల అధినేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీకానున్నారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈసారి అంతకు మించి పెట్టుబడులను తేవడమే లక్ష్యంగా

మిగతా 2లో

## దావోస్ చేరుకున్న సిఎం చంద్రబాబు

ఘనంగా స్వాగతించిన ఎన్నారై ఫోరమ్ సభ్యులు



2లో


## విద్యార్థి దశ నుంచి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన



2లో

విద్యార్థులకు మంత్రి పొన్నం సూచన

## త్వరలో వాట్సాప్ ద్వారా జనన, మరణ ధృవీకరణ పత్రాలు



- ముందుగా తెనాలిలో ప్రయోగాత్మక పరిశీలన
- ఫలితాలను బట్టి త్వరలో రాష్ట్ర వ్యాపంగా అమలు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్

2లో



తెలంగాణలో దారుణంగా పడిపోయిన
# భూముల ధరలు

- కేసీఆర్ పాలనలో రూ.కోటి పలికిన ఎకరం
- నా బిడ్డ కోటీశ్వరురాలైందని సంబురపడ్డం
- ఇప్పుడు ఎకరం 70లక్షలకూ అడిగేటోళ్లే లేరు
- కేసీఆర్ హయాంలో సకల జనం సల్లగున్నరు
- కాంగ్రెస్ పాలనలో అందరం బాధపడుతున్నం
- హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

హైదరాబాద్, సాయి సూర్య : తెలంగాణలో భూముల ధరలు భారీగా పడిపోయాయని హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రం ఏర్పడకముందు 2 లక్షలకు ఎకరం పలికిన భూమి కేసీఆర్ పాలనలో కోటి రూపాయల వరకు చేరిందని, మళ్లీ ఇప్పుడు 70 లక్షలకు కూడా ఎవరూ అడగడం లేదని చెప్పారు.

మిగతా 2లో

## ట్రైయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసు


- దోషి సంజయ్ రాయ్‌కి జీవిత ఖైదు
- బాధితురాలికు టుంబానికి 17 లక్షల పరిహారం
- కోల్‌కతాల్‌కతాలో ని సిల్దా కోర్టు






2లో

## జగన్ బెయిల్ రద్దు కేసులో కీలక పరిణామం



2లో

- ధర్మాసనాన్ని మార్చిన సుప్రీం కోర్టు
- విచారణ 27వ తేదీకి వాయిదా

## మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్థుల పోరుబాట

- మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్థుల పోరుబాట
- మైలారం గ్రామంలో ఆందోళనకు దిగిన స్థానికులు
- ఆందోళనకారుల అరెస్ట్‌తో గ్రామంలో ఉద్రిక్తత




# అమెరికాకు స్వర్ణయుగం మొదలయ్యింది

2లో

- అక్రమ వలసలకు ఇప్పటికిప్పుడు అడ్డుకట్ట
- అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తా
- అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం
- అట్టహాసంగా వేడుక.. హాజరైన ప్రముఖులు
- ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ ప్రమాణం



# దావోస్ చేసుకున్న సిఎం రేవంత్ బృందం

(మొదటి పేజి (తరువాయి)

తమ పర్యటన కొనసాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అధికారులతో సమీక్షలో వెల్లడించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, తయారీ రంగాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతోపాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ)పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. గత ఏడాది దావోస్ పర్యటనతోపాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. కాగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మరో భారీ ఐటీ పార్కు ఏర్పాటు కానుంది. రూ.450 కోట్లతో కొత్త ఐటీ పార్కును ఏర్పాటు చేసేందుకు సింగపూర్‌కు చెందిన క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకు వచ్చింది. సుమారు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో ఈ



ఐటీ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దావోస్ వేదికగా మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు జరిగే 'ప్రపంచ ఆర్థిక ఫోరం' వార్షిక సదస్సులో ఈ బృందం పాల్గొననుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఈ సదస్సుకు హాజరు కానున్న నేపథ్యంలో.. ఆ వేదికపై తెలంగాణలో కంపెనీల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించి, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టు బడుల గమ్యస్థానంగా పరిచయం చేయనున్నారు.

# తెలంగాణలో దారుణంగా పడిపోయిన భూముల ధర

(మొదటి పేజి (తరువాయి)

సోమవారం తెలంగాణ భవన్‌లో బీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణలో బీఆర్ఎస్ అధ్యక్షుడు కేటీఆర్ సమక్షంలో మాట్లాడిన శ్రీనివాస్ తన అనుభవాన్ని పంచుకున్నారు. తెలంగాణలో సకల జనులు సమస్యల్లో చిక్కుకున్నారని వాపోయారు.

నాకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు. మా పెద్దపాపను యాదగిరిగుట్ట దగ్గర గౌరాయపల్లికి ఇచ్చినం. రాష్ట్రం రాక ముందు అక్కడ ఎకరం రూ.2 లక్షలుండె. తెలంగాణ వచ్చినంక కోటి రూపాయలైంది. యాదగిరిగుట్టకు కేసీఆర్ వచ్చిపోయిన ప్రతీసారి ఎకరం భూమి విలువ రూ.5 లక్షల చొప్పున పెరిగింది. కోటి రూపాయల దాక ధరవచ్చింది. నా బిడ్డ కోటీశ్వరురాలైందని మస్తు సంబురపడ్డం. కాంగ్రెస్ వచ్చినంక ధర దారుణంగా పడిపోయింది. 30 లక్షలు తగ్గిపోయింది.ఎకరం 70 లక్షలకు అమ్ముదామన్నా కొనేనాథుడే లేడు. చిన్నబిడ్డను గవర్నమెంట్ ఉద్యోగికి ఇచ్చినం. తెలంగాణ రాష్ట్రం రాకముందు అల్లుడి జీతం 30 వేలుంటే కేసీఆర్ సారు పుణ్యాన అది డబుల్ అయ్యింది. అప్పట్ల ఏక్దమ్ రూ.60 వేలయ్యింది. మా హమాలీ కూలీలు కూడా కేసీఆర్ పెంచిండు. 5లక్షల బీమాతో ధీమా ఇచ్చిండు. కార్మికులను కడపుల పెట్టి చూసుకున్న కేసీఆర్‌ని జనం ఆశకు పోయి ఒడగొట్టుకున్నరు. ఇయ్యాల కేసీఆర్‌ను దూరం చేసుకున్నందుకు బాధపడని గుండె లేదు. కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు అందరూ గోస పడుతున్నరు' అని శ్రీనివాస్ చెప్పారు.

## మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్థుల పోరుబాట

నాగర్ కర్నూల్,జనవరి20 నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం మైలారంలో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. 'మైనింగ్ వద్దు.. గుట్ట ముద్దు' అనే నినాదంతో రైతులు నేటి నుంచి రిలే నిరాహార దీక్షలకు సన్నద్ధమయ్యారు. దీంతో పోలీసులు ముందస్తుగా పలువురు రైతులు, స్థానికులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తమ గ్రామానికి చెందిన రైతులను అక్రమంగా అరెస్ట్ చేశారని, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ? గ్రామస్తులు పెద్ద ఎత్తున మహిళలు, రైతులు రోడ్డుపైకి చేరి నిరసనకు దిగారు. అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. పురుగుల మందు డబ్బాతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన ఉధృతం చేశారు.

## జగన్ బెయిల్ రద్దు కేసులో కీలక పరిణామం

న్యూఢిల్లీ,జనవరి20జగన్ బెయిల్ రద్దుకు సంబంధించి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జగన్ కేసులను విచారిస్తున్న ధర్మాసనాన్ని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ మరోసారి మార్చింది. ప్రస్తుతం జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం ఈ కేసులను విచారణ జరుపుతుంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్రశర్మ ధర్మాసనానికి జగన్ కేసుల ట్రయల్ విచారణను మారింది. 12 ఏళ్లుగా ట్రయల్ అడుగు కూడా ముందుకు కదలలేదని డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు తరపు న్యాయవాది వాదించారు. అయితే సీబీఐ తరపు సీనియర్ న్యాయవాది మరో కేసులో వాదనలు వినిపిస్తున్నందున ఈ కేసుకు సంబంధించి వచ్చే వారానికి వాయిదా వేయాలని సీబీఐ తరపు న్యాయవాది కోరడంతో కేసు విచారణను వచ్చే సోమవారం చేపడతామని జస్టిస్ వీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం తేల్చింది. పదేళ్లుగా కేసు విచారణ కొనసాగుతున్నప్పటికి ఒక్క డిశ్చార్జి అప్లికేషన్?కేడా డిస్పోస్? చేయలేదని రఘురామ తరుపు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలుపుతూ.. ఈ విషయంలో సీబీఐ, నిందితులు ఇద్దరు కుమ్మక్కయ్యారని అనుమానం వ్యక్తం చేశారు.ట్రాన్సఫర్? అవుతున్నారనని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఇంతవరకు ఒక్క డిశ్చార్జ్ అప్లికేషన్‌పై తుది నిర్ణయం వెలువడకపోవడంతో కుట్రకోణం దాగి ఉందనే సందేహంతో రఘురామ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు.

## త్వరలో వాట్సాప్ ద్వారా జనన, మరణ ధృవీకరణ పత్రాలు

అమరావతి, భీమోదయం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందించనుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తెలిపారు. ఇందులో భాగంగా వాట్సాప్ ద్వారా ప్రజలకు త్వరలోనే జనన, మరణ ధృవీకరణ పత్రాలు పొందే సదపాయం కూడా కల్పిస్తున్నామన్నారు. దీనికి సంబంధించిన కసరత్తులో భాగంగా ఈ నెలలోనే తెనాలిలో ప్రయోగాత్మకంగా ఈ ప్రక్రియను పరిశీలించనున్నట్లు వెల్లడించారు.

వాట్సాప్ గవర్నె న్స్ ద్వారా పౌరులకు జనన, మరణ ధృవీకరణ పత్రాలు పొందే సేవలు కల్పించే ప్రక్రియపైన సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ లో సంబంధిత శాఖల అధికా రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజ యానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు పౌరులకు మరింత సులభతరం చేయాలనే సదాశయంతో ముఖ్యమంత్రి వాట్సాప్ గవర్నెన్స్ సదుపాయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంకల్పించారన్నారు.

# సఫాయి అన్నకు సలాం కొట్టిన ఒకే ఒక్కడు కేసీఆర్

(మొదటి పేజి (తరువాయి)

కోసం పని చేశారు. కార్మికుల ఇబ్బందులు, చికాకులు పరిష్కరించేందుకు కేసీఆర్ ఎంతో కృషి చేశారు. జీహెచ్ఎంసీలో సఫాయి కార్మికులకు మూడు సార్లు జీతాలు పెంచారు. తెలంగాణ ఏర్పడక ముందు నాటి ప్రభుత్వాలు అంగన్‌వాడీ టీచర్లను గుర్రాలతో తొక్కించారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం వారిని పెద్ద మనసుతో ఆశీర్వదించింది. అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచారు. మినీ అంగన్‌వాడీలకు రూ. 2200 ఉంటే రూ.7800 చేశారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో ఆశా వర్కర్ల పట్ల పోలీసుల అసభ్యంగా ప్రవర్తించారు. సీఎం రేవంత్ రెడ్డి మాదిరిగానే పోలీసులు కూడా ప్రవర్తించారు. ఆశావర్కర్లకు జీతాలు రూ. 2500 ఉంటే రూ. 9750 దాకా తీసుకువెళ్లాం. ఉపాధి హామీలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు కూడా జీతాలు పెంచినం. అన్ని రంగాల్లో పని చేసే కార్మికులను గుండెల్లో పెట్టుకున్నామని కేటీఆర్ తెలిపారు. హోంగార్డుల విషయం బాధాకరం. మొన్న ఒక హోంగార్డు కలిసి కళ్లల్లో నీళ్లు పెట్టుకున్నడు. రూ. 9 వేలు ఉండే జీతాన్ని రూ. 25 వేలు చేసిండు కేసీఆర్.. ఆయన దేవుడు. ఎందుకు ఓడగొట్టారు. ఆయన ఉంటే మాకు ఇంకా లాభం జరిగేది. పోలీసులతో సమానంగా పే స్కేలు వచ్చేది.. మూడు పూటల అన్నం తింటున్నాం అంటే కేసీఆర్ పుణ్యమే అని ఆ హోంగార్డు చెప్పి బాధపడ్డాడని కేటీఆర్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 73 శాతం వేతనాలు పెంచారు. దేశంలో అత్యధిక జీతాలు పొందుతున్న



ఉద్యోగులు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులే. ఇది చిన్న విషయం కాదు. కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీ వర్తింపజేశాం. అలాగే నాలుగున్నర లక్షల మంది బీడీ కార్మికులకు పెన్షన్లు ఇచ్చాం. 26 లక్షల మంది ప్రయివేటు డ్రైవర్లకు 5 లక్షల జీవిత బీమా ఇచ్చారు కేసీఆర్. వైద్య రంగం, మున్సిపల్ రంగంలో జీతాలు పెంచుకుంటూ పోయామని కేటీఆర్ తెలిపారు.

## ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసు

కోల్‌కతా,జనవరి20 కోల్‌కతా ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీలో ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసుకు సంబంధించి దోషి సంజయ్ రాయ్ కి కోల్‌కతాలోని సిల్దా కోర్టు జీవిత ఖైదు శిక్ష వేస్తూ తీర్పు నిచ్చింది. ఈ కేసులో ఇప్పటికే విచారణను పూర్తి చేసిన కోల్‌కతాలోని సీల్దా కోర్టు.. గత శనివారం సంజయ్ రాయ్ దోషి అని తేల్చింది. ఈ కేసులో సోమవారం తీర్పును వెలువరిస్తామని చెప్పిన కోర్టు.. తాజాగా అతడికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పును ఇచ్చింది. ఇక సంజయ్ రాయ్ కి ఏం శిక్ష విధిస్తారని దేశం మొత్తం తీవ్ర ఉత్కంఠగా ఎదురుచూస్తుండగా.. అతడికి జీవిత ఖైదు విధించారు. మరోవైపు ఇంత దారుణంగా హత్యాచారం చేసిన సంజయ్ రాయ్ కి ఉరిశిక్ష విధించాలనే డిమాండ్లు వెల్లువెత్తాయి. కేసులో తీర్పు ఇవ్వడానికి ముందుగా సీల్దా కోర్టు జడ్జి జస్టిస్ అనిర్బన్ దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు అరుదైనది అని తాను భావించడం లేదని.. అందుకే చనిపోయే వరకు జైలు శిక్ష అనుభవించాలని తీర్పును ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధితురాలి తల్లిదండ్రులకు రూ. 17 లక్షల పరిహారం చెల్లించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది.

## అమెరికాకు స్వర్ణయుగం మొదలయ్యిందది

వాషింగ్టన్, జనవరి 20: అమెరికాకు స్వర్ణయుగం మొదలయ్యిందని, దేశాన్ని మరోసారి గొప్పగా మారుస్తామని నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. తనకు ఎప్పటికీ అమెరికానే ప్రధానంగా ఉంటుందని ప్రతి పౌరుడికి హామీ ఇస్తున్నట్టు చెప్పారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించారు. యూఎస్ క్యాపిటల్‌లో సోమవారం రాత్రి ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ జాన్ రాబర్ట్స్.. ట్రంప్‌తో ప్రమాణస్వీకారం చేయించారు. అమెరికా ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ సైతం బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణస్వీకారం అనంతరం అధ్యక్షుడి హోదాతో ట్రంప్ మొదటి ప్రసం గం చేశారు.దేశంలోకి అక్రమ వలస లను వెంటనే ఆపేస్తామని, దక్షిణ సరిహద్దులో ఎమర్జెన్సీని ప్రకటించి, బలగాలను పంపిస్తానని ఆయన వెల్లడించారు. మాదకద్రవ్యాల ముఠాలను ఉగ్రవాద సంస్థలుగా ప్రకటిస్తానని చెప్పారు. గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తానని, పనామా కెనాల్‌ను మళ్లీ అమెరికా స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. అమెరికాలో విస్తృతమైన వనరులు ఉన్నప్పటికీ గత కొన్ని దశాబ్దాలుగా పారిశ్రామిక రంగం క్షీణించిందని, దేశాన్ని మరోసారి తయారీ కేంద్రంగా మారుస్తానని చెప్పారు. అమెరికాను మళ్లీ గొప్పగా మార్చాలనే కారణమే తనను హత్యాప్రయత్నం నుంచి రక్షించిందని పేర్కొన్నారు. ఏ అధ్యక్షుడూ ఎదుర్కోనన్ని పరీక్షలు తాను ఎదుర్కొన్నానని అన్నారు. 2025 జనవరి 20వ తేదీ అమెరికన్ పౌరులకు విమోచన దినంగా ఆయన అభివర్ణించారు.

## దావోస్ చేరుకున్న సిఎం చంద్రబాబు



అమరావతి,జనవరి20 దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనడానికి నిన్న అర్ధరాత్రి న్యూఢిల్లీ నుండి బయలుదేరిన ఏపీ సీఎం చంద్రబాబు బృందం సోమవారం స్విట్జర్లాండ్‌లోని జ్యురిచ్‌కు చేరుకుంది. అక్కడి విమానాశ్రయంలో యూరప్ టిడిపి ఫోరం సభ్యులు, ఎన్ఆర్ఐలు కలిసి చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. సీఎంతోపాటుగా కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అధికారులు ఉన్నారు. జ్యురిచ్‌లో పెట్టుబడిదారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం సమావేశం కానుంది. మరోవైపు దావోస్ సదస్సుకు వచ్చిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు ఎయిర్‌పోర్టులో చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కాసేపు ముచ్చటించుకున్నారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల సీఎంలు స్విట్జర్లాండ్‌లోని జ్యురిచ్ ఎయిర్‌పోర్టులో కలుసుకున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అక్కడ కాసేపు ముచ్చటించుకున్నారు.

## విద్యార్థి దశ నుంచి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

హైదరాబాద్,జనవరి20 రోడ్డు ప్రమాదాల నివారణ విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని విద్యార్థులకు కు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ నాచారంలోని డీపీఎస్ స్కూల్లో సోమవారం చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. విద్యార్థులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ నిబంధనలను తెలుసుకునేలాగా ట్రాఫిక్ అవేర్నెస్ చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హాజరై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు.

విద్యార్థి దశలోనే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. గతంలో రోడ్డు భద్రత అవగాహనపై వారోత్సవాలు ఉండేవని, ఇప్పుడు వాటి స్థానంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు తీసుకొచ్చామన్నారు. రవాణా శాఖలో కొత్తగా స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకొచ్చామని పేర్కొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పాటించి.. మీ తల్లిదండ్రులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు.

రాష్ట్రంలో పొల్యూషన్ కంట్రోల్ చేయడానికి స్క్రాప్ పాలసీ తెచ్చామని చెప్పారు. రోడ్ సేఫ్టీపై విద్యార్థి దశలోనే ట్రాఫిక్ అవగాహన కల్పించేందుకు పాఠ్య పుస్తకంలో ట్రాఫిక్ అవేర్నెస్?పై ఒక పాఠంగా చేర్చేందుకు ప్రణాళికలు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్?లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటుకు సహకరించిన డీపీస్ స్కూల్ యాజమాన్యానికి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

## సంపాదకీయం

# దావోస్ పర్యటనలతో సాధించేదేమిటి ?

దావోస్‌లో ప్రపంచ పెట్టుబడుల సదస్సుకు ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడులు వెళ్లారు. పెట్టుబడులే లక్ష్యంగా వీరు అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌కు ఉన్న బ్రాండ్‌తో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది ఆయనకు రెండో పర్యటనగా కలసివస్తుందేమో చూడాలి. చంద్రబాబుకు ప్రపంచంలో సొంత బ్రాండ్ ఇమేజ్ ఉంది. అమరావతి కొత్త రాజధానిగా అవతరించినందున ఆయనకు సానుకూలత కాగలదు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే.. సింగపూర్‌లా రాష్ట్రాలను అభివృద్ధి చేసేందుకు స్థానికంగా ఉన్న యువతకు ప్రోత్సాహం ఇవ్వాల్సి ఉంటుంది. స్థానిక వనరులు, స్థానిక యువతను ప్రోత్సహిస్తే ఆదాయవనరులు కూడా పెరగగలవు. కానీ మేక్ ఇన్ ఇండియా అంటున్న ప్రధాని కూడా పెద్ద ఎత్తున ఈ రకమైన ప్రోత్సాహం ఇవ్వడం లేదు. దేశీయంగా యువతకు ఉపాధి కల్పించడానికి బ్యాంకులను ప్రోత్సహించాలి. విరివిగా రుణాలు ఇవ్వాలి. వ్యవసాయం, వ్యవసాయాధిరత పరిశ్రమలు, కోళ్లు, పశువులు, గొర్లు, మేకల పెంపకం వంటి వాటికి అవసరమైతే వడ్డీరహిత రుణాలను ఇవ్వగలగాలి. యువత విదేశాలవైపు చూడకుండా ఉండాలంటే ఇలాంటి స్వయం ఉపాధి రంగాలను ప్రోత్సహించాల్సి ఉంటుంది. విదేశీ కంపెనీలను, పెట్టుబడులను ఆహ్వానించి పెద్ద ఎత్తున ఏదో చేయాలన్న ఆలోచన కూడా సరికాదు. ప్రభుత్వ రంగాన్ని, ఉద్యోగులను కుదించడం, సంక్షేమాన్ని వదిలేసి యూజర్ ఛార్జీలు వసూలు చేయడం ఇలాంటి వాటిని కొత్తగా పాలసీలు, విజన్ పేరుతో అమలు చేసేందుకు ఎపిలో కూటమి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. రెగ్యులేటరీ కమిషన్లు, ప్రైవేటీకరణకు వీలుగా ప్రత్యేక వ్యవస్థలు ఏర్పాటు చేయబోతు న్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వ పాలనలో అన్నిటిలోనూ ప్రపంచబ్యాంకు విధానాలు గోచరిస్తున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. స్వర్ణాంధ్ర విజన్ 2047, వివిధ రంగాలపై తీసుకొచ్చిన సుమారు 22 పాలసీల్లో గతంలో ప్రపంచబ్యాంకు ఏదైతే చెప్పిందో వాటిని మళ్లీ వేర్వేరు రూపాల్లో తిరిగి తెస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే అవి ఎలా వున్నా.. స్థానికంగా ఉన్న వనరులతో స్థానిక యువతను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి. తక్కువ పెట్టుబడులతో పెద్ద మొత్తంలో ఉపాధికి అవకాశాలను అన్వేషించాలి. విదేశీ పెట్టుబడులు అనగానే ముఖ్యంగా విద్యుత్, నీటిని వ్యాపారం చేయడం, అడిగిన వారికి భూములు అప్పగించడం, పట్టణ ప్రాంతాల్లో పెద్దపెద్ద వ్యాపార సంస్థలకు అనువుగా అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని సవరించడం, వ్యవసాయంలో యాంత్రీకరణ పెంచడం, ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్యను తగ్గించడం, విదేశీ వ్యాపార సంస్థలకు ఎటువంటి అడ్డంకులూ లేకుండా చేయడం వంటి అంశాలు తునమీదకు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా వ్యవసాయ భూములను పారిశ్రామిక ప్రాంతాలుగా మార్చడం, ఆహార పంటల స్థానంలో వాణిజ్య పంటలు పెంచడం, ఆహార ఉత్పత్తులను తగ్గించడం ఇవన్నీ కూడా ఆందోళనకర అంశాలు మారుతున్నాయి. ప్రధానంగా వ్యయసాయ భూములను బలవంతంగా లాక్కుని కార్పోరేట్లకు కట్టబెడు తున్నారు. ఇలాంటి పరిస్థితి పోవాలి. కొత్తగా తీసుకొచ్చే పరిశ్రమలు, పారిశ్రామిక పాలసీల్లో లక్షల మందికి ఉపాధి కల్పన ఉంటుందని పేర్కొంటున్నారు. కానీ ఎక్కడా అలాంటిదేమీ కనిపించడం లేదు. విదేశీ పెట్టుబడులకు దాసోహమంటూ ఇక్కడి వనరులను దోచిపెడుతున్న పాలకులు దేశీయంగా యువత ముందుకు వస్తే మాత్రం..ఓ పైసా వడ్డీకూడా తగ్గించడం లేదు. ఉచిత విద్యుత్ ఇవ్వరు. భూమలు ఇవ్వరు. నీరు ఇవ్వరు. దీనిని బట్టి ప్రపంచీకరణ ప్రభావంతో దేశంలో విదేశీయుల పెత్తనం పెరగిపోవడం ఖాయం. అదే సమయంలో ఉత్పాదకతలో సాంకేతికతను పెంచాల్సి ఉంది.

ఆధునీకరణ పేరిట ఇప్పటికే ఉన్న ఉపాధి పోతుంటే కొత్త ఉపాధి వస్తుందని మభ్యపెట్టడం తప్ప మరొకటి కాదు. వ్యవసాయంలో యాంత్రీకరణ, పారిశ్రామిక ఆధునీకరణ అవసరమే. అయితే అది ఉన్న ఉపాధిని దెబ్బతీయకుండా చూసుకోవాలి. సంస్కరణల్లో భాగంగా ఉద్యోగాలను ప్రైవేటుపరం చేయడం ద్వారా ఖర్చును తగ్గించుకోవాలని కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలు చూస్తున్నాయి. తమపై భారం లేకుండా చూడాలని చూస్తున్నారు. జీతాలు, పెన్షన్లు తగ్గించుకోవాలన్న క్రమంలో ప్రైవేట్ పెట్టుబడులకు పెద్దపీట వేస్తున్నారు. దావోస్ లాంటి సదస్సులు ఇందుకు వేదికగా మారుతున్నాయి.

ప్రభుత్వం ప్రైవేటు ఇండిస్ట్రియల్ పార్కులు తెచ్చి రైతులు నేరుగా వారికి భూములు అప్పగించొచ్చనీ ప్రకటించడమే కాకుండా రాయితీలూ ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నది. గతంలో తీసుకొచ్చిన సరళీకరణ విధానాల్లో పారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా భూములు కేటాయింపులు జరపాలనేది కీలకమైన షరతు. దీన్ని ఇప్పుడు పాలసీ రూపంలో ముందుకు తీసుకొచ్చారు. అయితే ఇదంతా చేసే బదులు ఎవరికి వారు స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకుంటే బ్యాంకు రుణాలు, నీటి సదుపాయాలు, విద్యుత్ సౌకర్యాలు ఇస్తే దేశీయంగానే చిన్నచిన్న పరిశ్రమలు స్థాపన సులువు కాగలదు. దానికి దావోస్ లాంటి సదస్సులకు వెళ్లడం, వెంపర్లాడడం, బతిమాడడం వంటివన్నీ చేయకుండానే లక్ష్యం నెరవేర్చుకోగలం. కేవలం ఉన్న మానవ వనరులను,సహజ వనరులను ఉపయోగించుకుంటే మంచిది. అలాంటి ప్రయత్నాలు మొదలు కావాలి. ఎన్‌డిఎ భాగస్వామిగా ఉన్న చంద్రబాబు లాంటి వారు ఇలాంటి ప్రయత్నాలు చేయాలి. దేశీయంగా రుణాలను ఇచ్చేందుకు పారదర్శక విధానం అమలు కావాలి. తక్కువ వడ్డీలకు రుణాలు ఇచ్చేలా పాలసీలను రూపొందించాలి. అప్పుడే ఉపాధి పెరుగుతుంది. పరిశ్రమలు వస్తాయి. స్వయం ఉపాధి పెరుగుతుంది. ద్రవ్యోల్బణం తగ్గుతుంది. దావోస్ పర్యటనలతో డబ్బు వృధా చేసుకునే బదులు దేశీయ ఆలోచనలతో ముందుకు నడవడం అవసరం.

# విశాఖ ప్లాంట్‌కు ప్రైవేటీకరణ ముప్పు తొలగలేదు

## 1144 వేల కోట్ల ప్యాకేజీ పేరుతో కేంద్రం నయవంచన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న ఆరోపణ



విశాఖపట్టణం, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రైవేటీకరణ ముప్పు తొలగలేదని, 11,440 వేల కోట్ల రూపాయల సహాయం అందిస్తున్నట్టు ప్రకటించి కేంద్రం ప్రభుత్వ నయ వంచనకు పాల్పడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పెర్కోన్నారు. విశాఖ ఉక్కుకు సహాయం పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణకు ప్రాణం పోస్తోందని అగ్రహారం వ్యక్తం చేశారు. నాలుగు నెలలుగా జీతాలు లేక ఉద్యోగులు విలవిల లాడుతున్నా ఒక్క మాట కూడా మాట్లాడని కూటమి నేతలు ఇప్పుడు కేంద్రం నుంచి ప్యాకేజీని తామే సాధించామని సంబరాలు జరుపుకుంటు న్నారని తెలిపారు. పెద్ద ప్యాకేజీని అందిస్తున్నట్టు చెబుతున్న కేంద్రం ఈ సొమ్ము వినియోగానికి సవాలక్ష నిబంధనలు పెట్టిందన్నారు. ఈ మేరకు సోమవారం అయిన ఓ ప్రకటన విడుదల చేసారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఊపిరి నిలబడాలంటే ప్యాకేజీలు సరిపోవని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం లేదని ప్రకటించాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కి సొంత ఇనుప గనులు కేటాయించాలి సొంత బొగ్గు గనులు ఉండాలి రైల్వే వ్యాగిన్స్ కేటాయించాలి. మూసి వేసిన బ్లాస్ట్ ఫర్నేస్ ని ప్రారంభించాలి. సెప్టెంబర్ నుండి బకాయి పడిన ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి. ప్రైవేటు కంపెనీల అప్పులు మాఫీ చేస్తున్నట్లు విశాఖ స్టీల్ అప్పులను మాఫీ చేయాలి. గంగవరం పోర్టులో అదానీ అడ్డంకులు తొలగించాలి. కూటమి ఎంపీల మద్దతుతో ఊపిరి పోసుకున్న మోడీ ప్రభుత్వ ఇకనైనా ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేయడం అపాలని వెంకన్న డిమాండ్ చేసారు,మేక పోతును బలి ఇచ్చే ముందు దాన్ని ముస్తాబు చేసినట్టే అందువల్ల ఇందులో ఒక్క పైసా కూడా ఉద్యోగుల ఈ ప్యాకేజీ సొమ్ము నుంచి జీతాలు చెల్లించడానికి వీలు లేదన్నారు. కేవలం 0.5 మిలియన్ టన్నుల కెపాసిటీ కలిగిన కర్ణాటకలోని విశ్వేశ్వరయ్య స్టీల్ ఎ÷-లాంట్ కు 15 వేల కోట్ల రూపాయల సహాయాన్ని అందించిన కేంద్ర ప్రభుత్వ దానికి ఎటువంటి షరతులూ విధించ లేదన్నారు. కానీ దానికి పదిహేను రెట్లు విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ పెద్దదని తెలిపారు అంటే 7.3 మిలియన్ టన్నుల కెపాసిటీ వున్న విశాఖ ఉక్కుకు మాత్రం కేవలం

11,440 కోట్ల రూపాయల సహాయం అందిస్తూ సవాలక్ష నిబంధనలు విధించిందని తెలిపారు. పైగా ముడి సరుకులు కొనడానికి కూడా ప్యాకేజీ సొమ్ము వినియోగించరాదని, స్పష్ట మైన ఆదేశాలు ఉన్నాయన్నారు,÷లింద్రం అందిస్తున్న ఈ ప్యాకేజీ వెనుక వున్న మతలబును మడత పెట్టి కూటమి

నాయకులు ప్రజలను నిలువునా ముంచే యడానికి సిద్ధపడు తుందని అన్నారు. కేవలం విశాఖ ఉక్కును కొనుక్కునే ప్రైవేట్ పార్టీ సౌలభ్యం కోసమే కేంద్రం ఈ ప్యాకేజీ ని ప్రకటించిందన్న విషయం తెలుసుకున్న నాడు తెలుగు ప్రజలు గుండెలు బాదు కోవలసి వస్తుందని అన్నారు. కేంద్రం ప్రకటించిన సాయం కేవలం అంకెల గారడీ తప్ప విశాఖ ఉక్కు రివైవల్ కు ఏ మాత్రం ఉపయోగ పడే అవకాశం లేనే లేదన్నారు.గతంలో ఉక్కు మంత్రిత్వ శాఖ ఇచ్చిన రు.500 కోట్లు ఈక్విటీ, ఆర్థిక శాఖ ఇచ్చిన రు.1,140 కోట్ల రుణాన్ని కలుపుకొని ఇప్పుడు రు.11,440 కోట్ల ప్యాకేజీని కేంద్రం ప్రక టించిందన్నారు. అంటే ఇప్పుడు కేంద్రం ప్రకటించిన ప్యాకేజీ మొత్తంలో గతంలో ఇచ్చిన 1640 కోట్లను కలిపేసిందని తెలిపారు అంటే ఇప్పుడు ఇవ్వనున్నది రూ.9800 కోట్లు మాత్రమే. ఇది కూడా ఇప్పటికిప్పుడు కేంద్రం ఇవ్వదన్నారు మార్చి నెలాఖరు లోపల రు.6,800 కోట్లు మాత్రం విడుదల చేస్తారని, ఇందులో సుమారు రు.5 వేల కోట్లు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు గాను చెల్లించడానికే. ఉపయోగించ వలసి ఉంటుందని అన్నారు ఈ విధంగా కేంద్రం ఇప్పుడు,ఇవ్వనున్న రూ.9800 కోట్లలో 2025 డిసెంబరు నాటికి 7,350 కోట్లు రూపాయలు కేవలం బ్యాంకులకే కట్టల్సి ఉంటుందని తెలిపారు. ఇది కాకుండా పాత బాకీల చెల్లింపులు అంటూ రు.1400 కోట్లు టాటా మరో రు.500 కోట్లు వీఆర్ఎస్ కింద చెల్లించి 600 మంది ఉద్యోగుల్ని ఇంటికి -పంపించేయాలని చూస్తుందని తెలిపారు ఈఏడాది చివరకు ఎలాగూ 1200 మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయబోతున్నారని తెలిపారు. వారికి రు. 1500 కోట్లు వరకూ చెల్లించాలని అన్నారు. దీంతో దాదాపు 2 వేల మంది ఉద్యోగులు బైయటకు వెళ్లి పోతారని తెలిపారు. మరో 2000 మంది కాంట్రాక్టు కార్మికుల్ని ఈ ఏడాది చివరి కల్లా తొలగించాలని పక్రియ వెంటనే ప్రారంభించాలన్న ఆదేశాలు కూడా కేంద్రం ఇచ్చేసిందన్నారు. ఈమేరకు ఇర్చార్జి సీఎండీ సర్సేనా అప్పుడే 2 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఉద్వాసన పలకడానికి కసరత్తు ప్రారంభించేసారని అన్నారు. కేంద్రం ప్రకటించిన 11,440 కోట్ల ప్యాకేజీకి ఇవన్నీ షరతులు అన్న విషయాన్ని ప్రజా ప్రతినిధులు గుర్తు పెట్టుకోవాలి. కానీ ఇక్కడి ప్రజా ప్రతినిధులు ప్యాకేజీ సూపర్ అంటూ ప్రజల్ని మోసం చేస్తున్నారని తెలిపారు. ఇక కేంద్రం ప్రకటించిన రు.11,440 కోట్లలో నాలుగు నెలలగా జీతాలు లేకుండా. అలమటిస్తున్న ఉద్యోగులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వడానికి వీలు లేదని హుకుం జారీ అయ్యిందన్నారు అంతే కాదు ముడి సరుకులు కొనడానికి (వర్కింగ్ క్యాపిటల్) కూడా ఈ సొమ్మును వినియోగించడానికి వీలు లేదన్నారు. ప్యాకేజీ సొమ్ము మొత్తం స్టబెర్స్ పాత బకాయిలు తీర్చడానికి, బ్యాంకు బకాయలు కట్టడానికి, వీఆర్ఎస్ చెల్లింపులకు మాత్రమే ఖర్చు చేయాలని తెలిందన్నారు. అయితే మరి వర్కింగ్ కాపిటల్ లేకుండా వచ్చే ఆగష్టు నాటికి విశాఖ ఉక్కు ఎలా నడుస్తాయో కేంద్రంలోని పెద్దలకే తెలియాలి. ముడి సరుకుల కొనుగోలుకు అవసర మయ్యే పర్కింగ్ కాపిటల్క్ ఒక్క రూపాయి కూడా కేటాయించ లేదన్నారు.కావలసిన స్వంత ఘనుల విషయం ప్రస్తావించ లేదన్నారు ఇక విశాఖ ఉక్కు కోసం వేల ఎకరాల భూముల్ని ఇచ్చిన నిర్వాసితుల గురించి అసలు ప్రస్తావనే లేదన్నారు. వారికి ఇవ్వాల్సిన ఉద్యోగాల గురించి ఎటువంటి ప్రకటనా లేదన్నారు. పైగా ఇప్పటికే కాంట్రాక్టు ఉద్యోగాలు చేస్తున్న నిర్వాసితుల్ని తొలగించే పక్రియను మొదలెట్టేశారని ముఖ్యంగా విశాఖ ఉక్కులో నూరు శాతం పెట్టుబడుల ఉపసంహరణకు 2021లో కేంద్ర కాబినెట్ చేసిన తీర్మానాన్ని ఇప్పటికీ రద్దు చేయలేదన్నారు. అంటే విశాఖ


ఉక్కును ప్రైవేటీకరణ చేయబోవటం లేదనే భరోసా లేనే లేదన్నారు.2021 తీర్మానం రద్దు కానంత వరకూ విశాఖ ఉక్కు మెడపై ప్రైవేటీకరణ కత్తి ఉన్నట్టేనని తెలిపారు ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా, ఉన్న ఉద్యోగుల్ని భారీగా తొలగించి, స్వంత ఘనులు ఇవ్వకుండా, వర్కింగ్ కాపిటల్ లేకుండా, పెట్టుబడుల

ఉపసంహరణ తీర్మానాన్ని రద్దు చేయకుండా విశాఖ ఉక్కు రివైవల్ ఎలా అవుతుందో? కూటమి పెద్దలు ప్రజలకు వివరించాలి కోరారు.ఇంత పెద్ద మొత్తంలో ప్యాకేజీ ఇచ్చినా విశాఖ ఉక్కు నష్టాల్లో వుంది గనుక దీన్ని ప్రైవేట్ పరం చేయడం తప్పడం లేదని చెప్పడానికి మాత్రమే ఈప్యాకేజీ పాచికను కేంద్రం విసిరిందని అన్నారు ఇది వంచనా కాదా? ఈ వాస్తలను తెలుసు కోకుండా కూటమి పెద్దలు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

# మోడీకి మైనార్టీ...చంద్రబాబుకు మెజార్టీ

## బాబుకు కలసి వస్తున్న కూటమి ఏర్పాటు- పురోగతిలో అమరావతి, విశాఖ స్టీల్, పోలవరం

అమరావతి,జనవరి20(ఆర్ఎన్ఎ): ఎన్‌డిఎలో భాగస్వామ్యం కావడం, మోడీ అత్తెసరు సీట్లతో గెలవడం ఎపి సిఎం చంద్రబాబుకు కలసి వస్తోంది. అయితే కొంతమేర ఎపి లభాపడుతుందనే చెప్పాలి. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్ విషయాల్లో ఎపి సిఎం చంద్రబాబు ఆచితూచి అడుగు వేయడం వల్ల కలసివస్తోంది. చంద్రబాబు అవసరం ఉంద ఇకనుక మోడీ కూడా కిక్కురుమనకుండా ఉంటున్నారు. లేకుంటే మోడీ తన విశ్వరూపం చూపేవారు. ఇలా అన్ని రాష్ట్రాలకు మోడీ చేయూతను ఇస్తే ఆయా రాష్ట్రాలు అభివృద్ధి చెందగలవు. ఇక్కడ ఆయన తనకు అవసరమున్న మిత్రులకు మాత్రమే అండగా ఉండాలను కోవడం వల్ల మిగతా రాష్ట్రాల్లో వ్యతిరేకత రాగలదు. అయితే కేంద్రంతో చేయి కలిపి నడవడం వల్ల సత్ఫలితాలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ నిలదొక్కుకుని బలపడాలంటే కేంద్ర సహకారం పూర్తిగా అవసరం. ఈ కారణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టువిడుపులతో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. కేంద్రానికి బేషరతుగా మద్దతు



ఇస్తున్నారు. ఫలితంగా రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చింది. తాజాగా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నిలబెట్టడానికి 11 వేల కోట్లకు పైగా ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. పోలవరం ప్రాజెక్టు కూడా సజావుగా పూర్తికావడానికి అవసరమైన ఆర్థిక సహాయం చేయడానికి కేంద్రం ముందుకు వచ్చింది. ఇటీవలే కేంద్ర బృందంకూడా ఇక్కడ పర్యటించి ప్రాజెక్టు వివరాలు సేకరించింది. మొత్తంగా ఈ మూడు అంశాలకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉదారంగా వ్యవహరించారని చెప్పవచ్చు. కేంద్రంలో మోదీ సర్కార్ మూడవ పర్యాయం అధికారం చేపట్టడంలో తెలుగుదేశం పార్టీ మద్దతు కీలకం కావడం వల్ల మాత్రమే ఇది సాధ్యమయ్యిందని చెప్పాలి. లేకుంటే మోడీ ఈ మాత్రం కూడా చేసేవారు కాదు. విశాకను తెగనమ్మడానికి నిర్ణయించుకున్నా ..అనివార్యంగా ప్యాకేజీ ప్రకటించక తప్పలేదు. తనకు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చంద్రబాబు చాణక్యం ప్రదర్శిస్తున్నారు. గతంలో కేంద్రంతో విభేదించినందున ఏం జరిగిందో ఆయనకు తెలుసు. ఎన్‌డిఎతో విభేదించి బయటకు రావడం వల్ల ఎపిలో అధికారం పోయింది. తెలుగుదేశం పార్టీకి లోక్‌సభలో 16 మంది సభ్యులు ఉన్నారు. ఈ మాత్రం సంఖ్యా బలాన్ని సమకూర్చు కోవడం మోదీ ప్రభుత్వానికి కష్టం కాదు. ఈ వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకునే చంద్రబాబు.. కేంద్ర ప్రభుత్వానికి తన విధేయతను ప్రకటిస్తూ..అనకువగా ఉంటున్నారు. ప్రస్తుతానికి చంద్రబాబు అవసరం ప్రధాని మోదీకి, మోదీ అవసరం చంద్రబాబుకు ఉంది.

# చింతపల్లి మండలంలో సీసీ,బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

-ప్రతి ఆవాసము నుండి మండల కేంద్రానికి సీసీ రోడ్లు, బీటీ రోడ్లు.

- నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యం

-ఎమ్మెల్యే బాలు నాయక్ గారు.





చింతపల్లి, సాయి సూర్య ప్రతినిధి జనవరి 20
చింతపల్లి మండల పరిధిలోని మాల్ గొడకొండ్ల, వీటినగర్ గ్రామంలో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,సీసీ రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధియే తన ప్రధాన లక్ష్యమని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి సీసీ రోడ్డు,బీటీ రోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు.తాను శాసన సభ్యునిగా గెలిచిన అనతి కాలంలోనే దేవరకొండ నియోజకవర్గంలో అన్ని మండలాన్ని అభివృద్ధి చేసేందుకు తాను శాయశక్తుల కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జరుగుతుందని, అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు.

అనంతరం మదనాపురం గ్రామ పరిధిలోని శ్రీ లక్ష్మి నరసింహ్మా స్వామి దేవాలయం నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని,పాలక వర్గ చైర్మన్, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి,శ్రీ లక్ష్మి నరసింహ్మా స్వామి వారిని దర్శించుకొని, వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మాజీ ఎంపీపీలు భవాని పవన్ కుమార్, రవి నాయక్,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,మాజి జడ్పీటీసీలు హరి నాయక్, జంగడి నర్సింహ్మా,మాస మంజుల భాస్కర్,వైస్ ఎంపీపీ యాది గౌడ్, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,మండల నాయకులు దోతి రెడ్డి, అంగిరేకుల గోవర్ధన్,నర్షి రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,కొండల్ యాదవ్,మాజి సర్పంచులు ముచ్చర్ల యాదగిరి,రవీందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ వెంకట్ నర్సింహ్మా రెడ్డి,ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన సంఘం అధ్యక్షులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో రూ.110కోట్ల మంజూరు









**- తుర్కయంజాల్ కే..అధిక నిధులు.**

**-ప్రతి వార్డును అభివృద్ధి చేసి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం.**

**-రూ.82కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**

తుర్కయంజాల్, సాయి సూర్య :
మున్సిపాలిటీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు.సోమవారం మున్సిపల్ పరిధిలో లో రూ. 82కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి,రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, చైర్ పర్సన్ అనురాధ రాం రెడ్డి లతో కలసి శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి సాధిస్తోందని, ప్రజావసరాలకు అనుగుణంగా పాలక వర్గం పని చేస్తుందన్నారు.నియోజకవర్గ పరిధిలో సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ఇటీవల రూ. 110కోట్లను ఇబ్రహీంపట్నం నియోజవకర్గానికి వచ్చాయని తెలిపారు. ఇందులో తుర్కయంజాల్‌కే అధిక నిధులు కేటాయించబోతున్నట్లు వెల్లడించారు. ప్రతి వార్డును అభివృద్ధి చేసి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఆర్‌అండ్‌బీ నిధులతో అన్ని ప్రాంతాలకూ రోడ్లు వేయిస్తున్నామన్నారు. పురపాలిక పరిధిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, చిల్డ్రన్స్ పార్కుల నిర్మాణం తదితర పనులు చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్, చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రాష్ట్ర యువ జన కాంగ్రెస్ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్,కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి, డి. ఈ. బిక్షపతి, ఏ. ఈ చంద్రశేఖర్ రెడ్డి,రంగా రెడ్డి కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్, టి. పి. సి. సి సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్,కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు నక్క శివలింగంగౌడ్, బొక్క రవీందర్‌రెడ్డి, పుల్లగుర్రం కీర్తనావిజయానంద్‌రెడ్డి,మేతరి అనురాధ దర్శన్,
మర్రి మాధవి మహేందర్‌రెడ్డి,రేవల్లె హరితాయాదగిరి వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, నారని కవితాశేఖర్‌గౌడ్, గుండా భాగ్యమ్మ ధన్‌రాజ్, బండారి బాలరాజు,కంబాలపల్లి ధన్‌రాజ్, కో అప్షన్ సభ్యులు నక్క సువర్ణ రాజు గౌడ్,మాజీ ఎంపీపీ యాదిరెడ్డి, మాజీ సర్పంచ్ నక్క రాధిక శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ నక్క స్రవంతి రమేష్ గౌడ్,నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, వంగేటి గోపాల్‌రెడ్డి, గుత్తా వెంకట్ రెడ్డి ,సామ భీంరెడ్డి,వెంకటేష్ యాదవ్,వెంకట్ రావు,కొంతం వెంకటరెడ్డి (జానీ), డా.రాగ్యానాయక్ ,రాజు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ 23వ వర్ధంతి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమల్ల ఆంజనేయులు.



దేవరకొండ, సాయి సూర్య న్యూస్ జనవరి 20
అమరజీవి కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ 23వ వర్ధంతి సందర్భంగా సోమవారం నాడు ఆయన స్మారక స్తూపం వద్ద ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ స్మారక స్థూపానికి,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమం ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పల్లా రంగారెడ్డి, ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంషోద్దీన్,డివిజన్ కోశాధికారి వట్టేపు శివకుమార్,గర్ల్స్ కన్వీనర్ నూనె జ్యోతి,కో కన్వీనర్స్ ఎన్ స్వాతి, ఎన్ వీణ,మండల కార్యదర్శి పల్లె దినేష్, పట్టణ కార్యదర్శి నాయక్ సిద్దార్థ్, డిండి అధ్యక్షులు కాంపల్లి భాను,నాయకులు జక్కుల హరీష్,చరణ్, ప్రభావతి,మధు,నవీన్, అఖిల,అనూష తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి.



ఇబ్రహీంపట్నం, సాయి సూర్య న్యూస్ జనవరి 20మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు, సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ఎవరైనా రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇండ్ల సమస్య ఏది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రజలకు తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కార దిశగా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.


# గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దామేర దేవేందర్.



నాంపల్లి,సాయి సూర్య:రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలనలో భాగంగా ఏర్పాటు చేసిన21 నుండి 24 కొనసాగుతున్న గ్రామస భలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దామేర దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుభరోసా, రేషన్ కార్డులు, ఇంది రమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫలాలు అర్హులైన ప్రతిఒ క్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్రప్రభుత్వం లక్ష్యమన్నారు.

# నాగర్ కర్నూల్ మాజీ ఎం పి.మంద జగన్నాథం చిత్రపటానికి నివాళులు అర్పించిన - ఎమ్మెల్యే



చండూర్,సాయి సూర్య :మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించి, తెలంగాణ గొంతును పార్లమెంటులో గట్టిగా వినిపించిన మహానేత మంద జగన్నాథంఅని గుర్తు చేశారు.మంద జగన్నాథం తో నాకు ఉన్న వ్యక్తిగత అనుబంధం ఎంతో ప్రత్యేకమైనది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తానని భరోసా ఇస్తున్నాను అని అన్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
మంగళవారం 21 జనవరి 2025

## గ్రామ సభలో లబ్ధిదారుల ఎంపిక గురించి అధికారుల సమావేశం





చండూర్ జనవరి 20 (సాయి సూర్య న్యూస్):
చండూర్ మండలంలో జనవరి 21 తేదీ నుంచి 24 తేదీ వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల కొరకు గ్రామ సభలను ఆమోదం మేరకు లబ్ధిదారుల ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో రాంరెడ్డి, ఎమ్మార్వో దశరథ తెలిపారు. సోమవారం రోజు చండూర్ మండలం లోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇటీవల సమగ్ర కుటుంబ సర్వే లో డోర్ టు డోర్ సర్వే చేసి లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. గ్రామ సభలో రెవెన్యూ, అగ్రికల్చర్, పంచాయితీరాజ్ అధికారులు గ్రామ సభలు నిర్వహించి ప్రజల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు వారు తెలిపారు. గ్రామ సభలు ముగిసిన తరువాత కూడా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా ప్రక్రియ నిరంతరము కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎ ఓ చంద్రిక, ఎమ్ పీ ఓ శ్రీనివాసులు, ఎంపీఓ పుల్లయ్య, మండల ఎఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచే వార్డు సభలు’

చండూర్,సాయి సూర్య :
చండూర్ మున్సిపాలిటీ పరిధిలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన కోసం మంగళవారం నుంచి వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ మున్వర్ అలీ తెలిపారు. అర్హుల నుంచి దరఖాస్తుల పరిశీలన కోసం, వార్డుల వారీగా వార్డు సభలను నిర్వహిస్తున్నామని అన్నారు. మంగళవారం 1 వ వార్డు లో ఉప్పరి సంఘం భవనం, రెండో వార్డు లో పోస్ట్ ఆఫీస్ దగ్గర, మూడో వార్డు లో లక్కినేని గూడం ప్రైమరీ స్కూల్ వద్ద వార్డు సభలు నిర్వహిస్తామని మున్వర్ అలీ తెలిపారు. అదేవిధంగా కొత్తగా ఎవరైనా రేషన్ కార్డులకు, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఆధార్ కార్డు, కులం సహా పూర్తి చిరునామాతో వార్డు సభల్లో సంప్రదించాలని సూచించారు.

## కంకణాల ఇంట వివాహ వేడుకకు కేటీఆర్ కు ఆహ్వాన పత్రిక

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి.



నాంపల్లి, జనవరి 20 (సాయి సూర్య)
కంకణాల వారి ఇంట 2025 ఫ్రిబ్రవరి 02 న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి కుమార్తె సౌమ్య అనిల్ వెంకట్ రెడ్డిల వివాహ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి వివాహ శుభలేఖను అందజేశారు.

## 90 ప్రైవేటు బస్సులపై కేసులు

### ఉప రవాణా కమిషనర్ వీర్రాజు

అనంతపురం, జనవరి 20 అనంతపురం జిల్లాలో 90 ప్రైవేటు బస్సులపై కేసులో నమోదు చేసి రూ 19,27,500 జరిమానాల రూపంలో వసూలైనట్టు ఉప రవాణా కమిషనర్ వీర్రాజు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రద్యులను దృష్టిలో పెట్టుకొని ప్రైవేటు బస్సులు అత్యధిక ధరలకు టికెట్లు అమ్మకాలను చేపట్టడం పై అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక డ్రైవ్లు నిర్వహించినట్టు వివరించారు. మూడు బస్సులపై అధిక టికెట్ల ధరలు వసూలు చేసినందుకు, మరో ఐదు బస్సులపై రోడ్డు టాక్స్ చెల్లించకుండా ప్రయాణం చేసినందుకు, 82 బస్సులపై సరుకు రవాణా, అధిక వేగం, నిబంధనల మేరకు బస్సుల ఉండాల్సిన అన్ని పరికరాలు లేకపోవడంతో కేసులను నమోదు చేసి జరిమానాలు విధించామని వివరించారు.

# రంగనాథ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
-రంగనాథ స్వామి ఆలయ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం..
-చైర్మన్‌గా నల్లబోలు అనిల్‌రెడ్డి,...
-రంగనాథ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాల్, సాయి సూర్య :
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరులో శ్రీ గోదారంగనాథ స్వామి దేవాలయ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారానికి ఎమ్మెల్యే రంగారెడ్డి హాజరయ్యారు. చైర్మన్‌గా నల్లబోలు అనిల్‌రెడ్డి, డైరెక్టర్లు సంరెడ్డి వెంకటరెడ్డి, మేకం ఎల్లయ్య, బాలగోని భూషణ్‌గౌడ్, డప్పు సుమలత ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. దేవాలయ నిర్మాణానికి తొలి దశలో రూ.30లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. విడతల వారీగా ఆలయానికి నిధులు కేటాయిస్తామన్నారు. త్వరలో గుట్టపైకి సీసీ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు నక్క శివలింగంగౌడ్, పుల్లగుర్రం కీర్తనావిజయానంద్‌రెడ్డి, వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ యాదిరెడ్డి, నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, వంగేటి గోపాల్‌రెడ్డి, వద్దిగళ్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

# బావి బసవేశ్వర ఆలయానికి మూడు లక్షల విరాళం







కళ్యాణదుర్గం, జనవరి 20 కళ్యాణదుర్గం పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ బావి బసవేశ్వర స్వామి గుడి అభివృద్ధికై పారవిశ్వనాథ్ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తో కలిసి రూ 3 లక్షలు విరాళం ఇచ్చారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న అమిలినేని సురేంద్రబాబు స్ఫూర్తితోనే ఆలయ అభివృద్ధికి ఈ విరాళాన్ని అందజేస్తున్నట్లు పార విశ్వనాథ్ తెలిపారు. విరాళ మొత్తాన్ని ఆలయ అభివృద్ధి కమిటీకి ఎమ్మెల్యేతో కలిసి అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుని విరాళం ఇచ్చిన దాత పార విశ్వనాథ్ ని దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఆలయాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులతో పాటు పలువురు దాతలు ముందుకు రావడం ఘర్షణీయమని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# సఫాయి అన్నకు సలాం కొట్టిన ఒకే ఒక్కడు కేసీఆర్


హైదరాబాద్, ఈ రాష్ట్రంలో పని చేసే కార్మికుల అభివృద్ధి కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. సఫాయి అన్న.. నీకు సలాం అన్న సీఎం ఈ దేశంలో ఎవరూ లేరు.. కేవలం కేసీఆర్ మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ హమాలీలు, ఆటో డ్రైవర్ల కోసమే కాదు.. అందరి కోసం పని చేశారు. కార్మికుల ఇబ్బందులు, చికాకులు పరిష్కరించేందుకు కేసీఆర్ ఎంతో కృషి చేశారు. జీహెచ్ఎంసీలో సఫాయి కార్మికులకు మూడు సార్లు జీతాలు పెంచారు. తెలంగాణ ఏర్పడక ముందు నాటి ప్రభుత్వాలు అంగన్‌వాడీ టీచర్లను గుర్రాలతో తొక్కించారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం వారిని పెద్ద మనసుతో ఆశీర్వదించింది.
అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచారు. మినీ అంగన్‌వాడీలకు రూ. 2200 ఉంటే రూ.7800 చేశారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో ఆశా వర్కర్ల పట్ల పోలీసుల అసభ్యంగా ప్రవర్తించారు. సీఎం రేవంత్ రెడ్డి మాదిరిగానే పోలీసులు కూడా ప్రవర్తించారు. ఆశావర్కర్లకు జీతాలు రూ. 2500 ఉంటే రూ. 9750 దాకా తీసుకువెళ్లాం. ఉపాధి హామీలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు కూడా జీతాలు పెంచినం. అన్ని రంగాల్లో పని చేసే కార్మికులను గుండెల్లో పెట్టుకున్నామని కేటీఆర్ తెలిపారు. హోంగార్డుల విషయం బాధాకరం. మొన్న ఒక హోంగార్డు కలిసి కళ్లల్లో నీళ్లు పెట్టుకున్నడు. రూ. 9 వేలు ఉండే జీతాన్ని రూ. 25 వేలు చేసిండు కేసీఆర్.. ఆయన దేవుడు. ఎందుకు ఓడగొట్టారు. ఆయన ఉంటే మాకు ఇంకా లాభం జరిగేది.

# తప్పుడు వీడియో వైరల్ చేసింది ఆఇద్దరే

- నా తోటి సిబ్బందే వీడియో తీసారు

-వీఆర్ కు వెళ్లిన ఎస్సై దాదాపీర్

-నిజా నిజాలు అధికారుల విచారణలోనే బహిర్గతం కావాలి




నల్లమాడ, జనవరి 20 : నల్లమాడ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై దాదాపీర్‌ని జిల్లా పోలీస్ అధికారులు వీ ఆర్‌కు పంపారు.పోలీస్ స్టేషన్‌లోనే లంచం తీసుకుంటున్న వీడియో కారణంగా అతన్ని జిల్లా అధికారులు వీ ఆర్‌కు పంపారని చెప్పుకోవచ్చు. కాగా పట్టుమని మూడు మాసాలు కూడా ముగియకముందే నల్లమాడ పోలీస్‌స్టేషన్ ఎస్సై పలు ఆరోపణలతో వీర్‌కు వెళ్లడంతో నల్లమాడలో ఎస్సైలు వుండరని ప్రజలు చర్చించుకుంటున్నారు. నిజానికైతే నల్లమాడ పోలీస్‌స్టేషన్‌కి వచ్చే ఎస్సైలు పట్టుమని మూడేళ్లు పనిచేసిన దాఖలాలు సుమారు దశాబ్దకాలంగా లేదని తెలుస్తోంది. కాగా ఎస్సై దాదాపీర్‌ను తన వీఆర్ గురించి వివరణ కోరగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. తన తోటి సిబ్బందిలోని ఇద్దరి కారణంగానే తాను ఆరోపణలు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. అసలు తాను డబ్బు తీసుకుంటున్నట్లు స్పష్టమైన వీడియో లేదని, తనకు ఎవ్వరూ డబ్బులివ్వలేదని తెలిపారు. ఆ వీడియో నల్లమాడ పోలీస్ స్టేషన్‌లోది కాదని గతంలో తాను పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే సమయంలో తీసిన వీడియోని జోడించి తనపై లేనిపోని నిందలతో పై అధికారులకు ఫిర్యాదు అందిందని తెలిపారు. కాగా కింది అధికారులులైన ఇద్దరు ఏ ఎస్సైలు తనపై కుట్రతో ఈ పనిచేసారని ఆరోపించారు. వారిలో కూడా ఏ ఎస్సై 2090 అనే వ్యక్తి ఎప్పుడు బందోబస్తులు వేసినా తనపై దురుసుగా మాట్లాడే వాడని, నీపై న్యూస్ ఛానెళ్లకు, పత్రికలకు తెలుపుతానని బెదిరించేవాడని దాదాపీర్ ఆరోపించారు.
కాగా ఎస్సై నిజంగా డబ్బు తీసుకున్నారా, ఆయన ఆరోపిస్తున్న విధంగా తన కిందిస్థాయి ఉద్యోగులు కక్షగట్టి లేనిపోని వీడియోల ద్వారా తనపై వేటు పడేవిధంగా చేసారా అనేవిషయం డీఎస్పీ, ఇతర అధికారుల విచారణలో బహిర్గతమై నిజానిజాలు తెలియాల్సి వుంది.

# పెద్ద ప్రాజెక్టులను గద్దల్లా తన్నుకుపోతున్న కార్పొరేట్లు

## వారికి అనుకూలంగా రాష్ట్రాల్లో ప్రభుత్వ పాలసీలు- ప్రజల బలిదానాలు, భూ దానాలు అన్నీ వృధా





విశాఖపట్టణం, పెద్దపెద్ద ప్రాజెక్టులను ఎంతో ఉదాత్త ఆశయంతో, ప్రజల బలిదానా లతో, భూముల అప్పగింతతో ప్రారంభించినా..చివరకు అవి కొందరు పెట్టుబడిదారులు గద్దల్లా తన్నుకు పోతున్నారు. చిన్న పుల్లకూడా తీయని వ్యక్తులు వాటికి అధిపతులు అవుతున్నారు. తాజాగా మారిటైం పాలసీ పేరుతో సముద్రతీరం మొత్తం ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే విధానాలను ఎపి పాలకులు రూపొందిస్తున్నారు. ఇప్పటికే పోర్టులు, తీర ప్రాంత రోడ్లు అదానీ చేతుల్లోకి వెళ్లిపోయాయి. ఎంతో పెట్టుబడి లక్ష్యంతో ఏర్పాటు చేసిన గంగవరం పోర్టు కూడా ఆదానీ తన్నేసుకు పోయారు. పెట్టుబడిదారులు సునయా సంగా ప్రభుత్వాలను బుట్టలో వేసుకుని పెట్టిన పరిశ్రమలను తన్నుకు పోతున్నారు. దీంతో వారికి స్థాపక ఖర్చు, కష్టం లేకుండా పోతోంది. ఇక మారిటైం పాలసీ అమలు చేస్తే రాష్ట్రానికి మిగిలేదేమీ లేకపోగా పోర్టులు తీసుకున్నవారి వస్తువులు రవాణా చేసేందుకు సదుపాయాలకు అవసరమైన రాయితీలు కల్పించేందుకు మాత్రమే ఆ పాలసీ ఉపయోగపడే విధంగా ఉంది. లాజిస్టిక్స్ పార్కులు కూడా వీటికి అనుబంధంగానే ఏర్పాటు చేస్తున్నారు. మొత్తంగా రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం చేసేదేమీ కనిపించకపోగా పాలసీల పేరుతో ప్రజల ముక్కుపిండి వసూలు చేయడం, ఉన్న వనరులను కార్పొరేట్లకు కట్టబెట్టడం అనేది సుస్పష్టంగా కనిపిస్తోంది. ÷ూష్ట్రంలో వందకోట్ల పైబడి విలువైన కంపెనీలు ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2800కిపైగా ఉన్నాయి. ఒకవైపు కార్పొరేట్లకు రాయితీలు కల్పిస్తూ ప్రజలకు సహజ ఆదాయవనరుగా ఉన్న భూమిని మాత్రం ఎవరి చేతి నుండి వారే నేరుగా కార్పొరేట్ల చేతుల్లో పెట్టే విధంగా చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నారు. 2013 భూసేకరణ చట్టానికి రాష్ట్రంలో 2018లో సవరణలు తీసుకొచ్చారు. అంతకుముందే 2009లో ల్యాండ్ రిఫార్మ్స్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చారు. ఇవి చాలదన్నట్లు ఇటీవల నెగోషియబుల్ పాలసీ తీసుకొచ్చారు. ఇంకొంచం ముందుకెళ్లి రీసెటిల్‌మెంట్ పాలసీని పరిచయం చేస్తున్నారు. ఈ మొత్తం పాలసీలన్నిటిలోనూ భూములను అడిగిన వారికి కోరుకునన్తంత కట్టబెట్టడమే ప్రధానంగా ఉంది. రిశ్రమలకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ప్లాంట్లను కూడా ప్రైవేటు భూముల్లోనే ఏర్పాటు చేసేందుకు మరో పాలసీ తీసుకొచ్చారు. దీనికి గ్రీన్ ఎనర్జీ అని పేరు పెట్టారు. పెద్దఎత్తున విద్యుత్ ఉత్పత్తి పెరిగిందని, ఆదా చేస్తున్నామని చెబుతూనే బయట మార్కెట్ నుండి అదనపు ధరకు విద్యుత్ కొనుగోలు చేసి ఆ భారాన్ని ప్రజలపై ట్రూఅప్, ఎఫ్‌పిపిఎస్‌ఏ పేరుతో వేస్తున్నారు. గత 10 సంవత్సరాల కాలంలో విద్యుత్ ఎ÷-లాంట్లకు రాష్ట్ర వ్యాప్తంగా 1.20 లక్షల ఎకరాలు కట్టబెట్టారు. వాటిని తీసుకున్న వారు మాత్రం తాకట్టు పెట్టి కోట్ల రూపాయలు రుణాలు తీసుకుంటున్నారు. క నీటి అవసరాలు తీర్చే పేరుతో తొలిసారిగా జలవనరుల ప్రాజెక్టుల్లో ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానించినట్లు వాటర్ పాలసీలో పేర్కొన్నారు. నీటి రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేయనున్నారు. ఇప్పుడు విద్యుత్‌లాగే ఇక నీటికి కూడా వినియోగ ఖర్చు ప్రాతిపదికగా డబ్బు వసూలు చేస్తారు.

చంద్రబాబునాయుడు తొలిసారి సంస్కరణలు అమలు చేసిన సమయంలో విద్యుత్‌తోపాటు నీటిని కూడా వినియోగ వస్తువుగా మార్చాలనేది కీలకాంశంగా పేర్కొన్నారు. 2008లోనే అన్ని పట్టణ ప్రాంతాల్లో మీటర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని తీర్మానాలు చేయించారు. దాని ఫలితంగా పట్టణ ప్రాంతాల్లో నీటి మీటర్లు బిగించారు. వీటి నిర్వహణ పేరుతో రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేసి నీటి వ్యాపారాన్ని స్థిరీకరించనున్నారు. అంటే ప్రైవేటు వ్యక్తులు కట్టే ప్రాజెక్టులు రైతుల కోసమా వ్యాపారం కోసమా అనేది ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఫుడ్ ప్రాసెసింగ్ పేరుతో నీటిని తక్కువగా వినియోగించే హార్టికల్చర్ సాగును ప్రోత్సహించాలని మరో పాలసీని తీసుకొచ్చారు. ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్ షరతులు అమలు చేసిన శ్రీలంక, బంగ్లాదేశ్ ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనేది అందులో కీలక షరతు. అలాగే ఆహార ఉత్పత్తులు తగ్గించి ప్రాసెసింగ్‌కు అవసరమైన పంటలు పండించడం షరతుల్లో కీలకమైంది. ఇప్పుడు ఈ షరతునే పాలసీ రూపంలో ముందుకు తీసుకొచ్చారు. దీనివల్ల ఆహార ఉత్పత్తులు తగ్గి ఆహార సంక్షోభం ఏర్పడటం, అది ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించడం అ÷-జంగ్÷టైనాతోపాటు అనేక దేశాల్లో ఎదుర్కొన్న ప్రధాన సమస్య. 2017లో తీసుకొచ్చిన ఆధునిక యాంత్రీకరణ విధానం కూడా ప్రపంచబ్యాంకు షరతుల్లో భాగమే. చిన్న కమతాలను తగ్గించి కార్పొరేట్ వ్యవసాయం చేయడం కోసం ఈ షరతును బలవంతంగా రుద్దింది. అభివృద్ధి చెందిన దేశాల్లో అమలవుతున్న ఈ పద్ధతి మనలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అదీ చిన్న కమతాలున్న చోట సాధ్యం కాదు. చిన్న కమతాలను తగ్గించడమంటే రైతులను, వాటిపై ఆధారపడి బతుకుతున్న వారికీ ఉపాధి లేకుండా చేసి బయటకు తరిమి వేయడమే !ఒకవైపు పెద్దపెద్ద కంపెనీలతో ఉపాధి వస్తుందని చెబుతూనే మరోవైపు ఎవరికివారే ఎంటర్‌ప్రెన్యూర్ అనడం అర్థం కాని విషయంగా మారింది.

భవిష్యత్‌లో ఉద్యోగాలు ఎవరికివారే చూసుకోవాలనే విధంగా చెబుతున్నారు. ప్రతిపనికీ యూజర్‌ఛార్జీ వసూలు చేయడం, ప్రతిసేవకూ లెక్కగట్టి ఛార్జీలు వసూలు చేయడం. అందులో భాగంగానే యూజర్ ఛార్జీలు, ఆస్తివిలువ ఆధారిత పన్నులు, వీధిలైట్ల నిర్వహణ ప్రైవేటీకరణ, శానిటేషన్ ఖర్చులు వసూలు చేయడం, తాగునీటికి ఛార్జీలు, డిఅండ్‌ఓ ట్రేడ్ లైసెన్సులు పెంచడం, కాలనీ అసోసియేషన్లు ఇవన్నీ కూడా సంస్కరణల్లో భాగమే వాటినే ఇప్పుడు కొత్తగా అమలుకు సిద్ధమయ్యారు. ప్రభుత్వం పూర్తిగా తన బాధ్యతల నుండి తప్పుకుని ప్రజలే పాలించుకుని, వారే పన్నులు విధించుకుని వారే నిర్వహించుకునే విధంగా షరతులు పెట్టింది. వాటిని ఇప్పుడు అన్ని పాలసీల్లో అమలు చేస్తున్నారు.

# 200 నకిలీ నోట్ల చెలామణి

### రద్దు చేయాలన్న ఆలోచన లేదన్న ఆర్‌బిఐ



ముంబై,జనవరి20 ప్రస్తుతం మార్కెట్‌లో 500 మరియు 200 రూపాయల నోట్లు ఎక్కువగా చెలామణిలో ఉన్నాయి. దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. ఆర్‌బీఐ నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. మార్కెట్లో నకిలీ 200 రూపాయల నోట్లు వస్తున్నాయని, నకిలీ నోట్లను అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నామని ఆర్బీఐ తెలిపింది. కొందరు 200 రూపాయల నోట్లను రద్దు చేస్తున్నట్లు పుకార్లు సృష్టిస్తున్నారని, అలాంటిదేమి లేదని స్పష్టం చేసింది. ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మవద్దని సూచించింది. 2000 రూపాయల నోట్లపై నిషేధం తర్వాత దేశంలో నకిలీ 200, 500 రూపాయల నోట్ల చెలామణి నిరంతరం పెరుగుతోందని ఆర్‌బిఐ తెలిపింది. ఇలాంటి పరిస్థితిని క్యాష్ చేసుకోవడానికి కేటుగాళ్లు రంగంలోకి దిగి నోట్లను రద్దు చేస్తున్నట్లు పుకార్లు సృష్టిస్తున్నారని ఆర్బీఐ తెలిపింది. లావాదేవీల సమయంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెచ్చరించింది. ఇటీవల తెలంగాణలో 200 రూపాయల నోట్లకు కలర్ జిరాక్సులు తీయించి చలామణి చేస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఏపీ డిప్యూటీ సీఎంకు పటిష్ట భద్రత

### – డ్రోన్ ఎగిరివేతపై దర్యాప్తు చేస్తున్నాం

### – ద్వారకా తిరుమల రావు



రాజమండ్రి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పటిష్ట భద్రతను కల్పిస్తున్నామని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమల రావు తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ పవన్ భద్రతపై ప్రతీ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నామన్నారు. ఉపముఖ్య మంత్రి ఇంటిపై డ్రోన్ ఎగురవేయడంపై విచారణ చేస్తామని.. పవన్ ఇంటిపై డ్రోన్ ఎగిరిందా? లేదా? అన్నది నిర్ధారిస్తామని చెప్పారు. ఇక పవన్ కళ్యాణ్ ఏజెన్సీ పర్యటనలో భద్రతాపరంగా ఎలాంటి లోపం లేదని స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ పర్యటన తర్వాత వచ్చిన వ్యక్తి ఎవరనే విషయంపైనా విచారణ జరుగుతుందని డీజీపీ ద్వారకా తిరుమల రావు వెల్లడించారు. సోమవారం ఉదయం రాజమండ్రిలో డీజీపీ పర్యటించారు. ఈ సందర్భంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్‌బంక్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన డీజీపీ.. పవన్ భద్రత అంశాన్ని సీరియస్‌గా విచారణ చేస్తున్నట్లు తెలిపారు.దీనిపై మీడియా ప్రస్తావించగా.. ఈ రెండు అంశాలను వేరువేరుగా చూస్తున్నామని తెలిపారు. మన్యం జిల్లాలో పవన్ పర్యటనలో ఎటువంటి భద్రతా లోపం లేదని, కేవలం పర్యటన పూర్తి అయిన తర్వాతే నకిలీ పోలీసు వచ్చినట్లు పోలీసులు గుర్తించారని.. దానిపై కూడా విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ముఖ్యంగా పవన్ ఇంటిపై డ్రోన్ కెమెరాను ఎవరు ఎగురవేశారు.. అసలు అది డ్రోన్ కెమెరానా కాదా అనేదానిపై ప్రాధమికంగా నిర్ధారణకు వస్తామని తెలిపారు. అసలు పవన్ ఇంటిపై డ్రోన్ కెమెరా ఎగురవేసే అవకాశం ఉందా? లేదా అనేది పోలీసుల విచారణలో తేలుతుందని డీజీపీ ద్వారకా తిరుమల రావు పేర్కొన్నారు.

# రికార్డు సృష్టించిన డేర్‌డెవిల్స్ టీమ్

### ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ సహా 33 ప్రపంచ రికార్డులను సొంతం



న్యూఢిల్లీ, ఈ నెల 26న జరిగే 76వ గణతంత్ర దినోత్సవాలకు దేశ రాజధాని నగరంలోని కర్తవ్యపథ్ ముస్తాబవుతోంది. ఈ వేడుకలకు విదేశీ ప్రముఖులతోపాటు పారాలింపిక్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు, ఉత్తమ పని తీరు కనబరచిన గ్రామాల సర్పంచ్‌లు, చేనేత కళాకారులు, అటవీ, వన్య ప్రాణి సంరక్షకులు ఇలా దాదాపు 10,000 మంది ప్రత్యేక అతిథులను కేంద్రం ఆహ్వానించింది. ఇక గణతంత్ర వేడుకల్లో భాగంగా భారత ఆర్మీ ఇప్పటికే పలు విన్యాసాలు చేస్తోంది. ఈ క్రమంలో భారత ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్ సరికొత్త రికార్డు సృష్టించింది. కదులుతున్న బైక్స్‌పై అత్యంత ఎత్తైన మానవ పిరమిడ్ (20.4 అడుగులు)ను నిర్మించి ప్రపంచ రికార్డు సృష్టించింది. తద్వారా అసాధారణమైన ఫీట్‌ను సాధించింది. ఏడు మోటార్ సైకిళ్లపై 40 మంది 2 కిలోమీటర్ల మేర ప్రయాణించడం ద్వారా ఈ ఘనతను అందుకుంది. ఆర్మీలోని మోటార్ సైకిల్ రైడర్ డిస్‌ప్లే టీమ్‌ను 'డేర్ డెవిల్స్' అని పిలుస్తారు. ఈ టీమ్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. అంతేకాదు.. తమ ప్రదర్శనలతో అంతర్జాతీయ ప్రశంసలు కూడా అందుకుంది. ఈ టీమ్ ఇప్పటికే ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ సహా 33 ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది.

# మంచు మనోజ్‌కు షాక్

### మోహన్‌బాబు వల్లే బాగుపడ్డామని హాస్టల్ యజమానులు వెల్లడి



హైదరాబాద్, మంచు మనోజ్‌కు తిరుపతి ఏ రంగంపేట హాస్టల్ యజమానులు షాక్ ఇచ్చారు. తమకు ఎలాంటి సమస్యలు లేవని.. పైగా మోహన్ బాబు విద్యాసంస్థల వల్లే తాము బాగుబడ్డామని తెలిపారు. ఈ మేరకు మంచు మనోజ్‌కు హాస్టల్ యజమానులు లేఖ రాశారు. "మనోజ్ .. మీరు మాకేదో సమస్యలు ఉన్నట్టు అవి మీకు చెప్పినట్లు మీడియాలో మాట్లాడుతున్నారు. హాస్టల్స్ విద్యార్థులకు యాజమాన్యంతో సమస్యలు లేవు.. వర్సిటీల యాజమాన్యంతోనూ విద్యార్థులకు సమస్యలు లేవు. మాకు ఏ సమస్యలు లేవు... ఒకవేళ ఉన్నా వాటిని మోహన్ బాబు, మంచు విష్ణుతో చెప్పుకుంటాం.. వారు మా సమస్యలను సామరస్యంగా పరిష్కరిస్తారు" అని అన్నారు. "మోహన్ బాబు స్థాపించిన విద్యాసంస్థల వల్లే ఈ పాత్రంలో భూముల అభివృద్ధి జరిగింది. పండుగ రోజు మీరు విశ్వవిద్యాలయాల గేటును తన్నటం చూసి ఆశ్చర్యపోయాం.. ఎంతో మందికి ఉద్యోగాలను ఉపాధిని అందించిన విశ్వవిద్యాలయాలవి.. మనోజ్ మీ స్వార్థం కోసం మా బ్రతుకులతో ఆడుకోకండి.. మమల్మి రోడ్డుకి లాగకండి. మీకు, మీ కుటుంబసభ్యులకు సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలి. మా సమస్యలను మీకు చెప్పుకున్నట్లు మీడియాలో ప్రచారం చేయడం సరికాదు. మనోజ్ చెప్పింది పచ్చి అబద్ధం. అత్యంత దారుణం" అంటూ ఏ.రంగంపేట, సాయినాథ్ ప్రైవెట్ హాస్టల్స్ యాజమాన్యం లేఖలో పేర్కొంది. తిరుపతిలోని 39 మంది హాస్టల్స్ ప్రతినిధులు సంతకాలు చేసి లేఖ రాశారు. కాగా.. తిరుపతిలోని మోహన్ బాబు విద్యాసంస్థల్లో విద్యార్థులు సమస్యల్లో ఉన్నారని మంచు మనోజ్ ఎక్కడ మీడియాతో మాట్లాడినా పదేపదే చెబుతున్నారు. తిరుపతి చుట్టు పక్కల ఉన్న హాస్టల్ యజమానులు.. విద్యార్థులను దోచుకుంటున్నారని, పెద్ద మొత్తంలో చార్జీలను వసూలు చేస్తున్నారని, సరైన భోజనం పెట్టడం లేదని మనోజ్ చెప్పుకొచ్చారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా హాస్టల్స్ సిబ్బందితో యాజమాన్యం కుమ్మక్కై.. హాస్టల్స్ పరిస్థితిపై విద్యార్థులు చెప్పినా.. వారికే చెడు చేసే విధంగా వ్యవహరిస్తున్నారని... హాస్టల్స్ దోపిడీని ప్రశ్నించాలని మనోజ్ చెబుతూ వస్తున్నారు. అయితే మనోజ్ చెబుతున్నవన్నీ అబద్దాలే అని లేఖలో హాస్టల్స్ యాజమాన్యం పేర్కొంది. అయితే ఈ విషయంలో ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోవాల్సి పరిస్థితులు కనిపిస్తున్నాయి. విద్యార్థుల సమస్యలు, హాస్టల్‌లో సౌకర్యాలు, భోజన సదుపాయాలు, ఫీజుల వివరాలపై ప్రభుత్వం విచారణ జరపాల్సిన అవసరం ఈ లేఖ ద్వారా స్పష్టంగా తెలుస్తోంది.

# మైలారం గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు

### పోలీసులు, గ్రామస్థులకు మధ్య వాగ్వాదం

### ప్రొఫెసర్ హరగోపాల్‌తోపాటు పలువురి అరెస్టు

నాగర్‌కర్నూల్,జనవరి20(ఆర్‌ఎన్‌ఎ): నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం మైలారం గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తులు పోలీసులను ఊరిలోకి రానీయకుండా అడ్డుకుంటున్నారు. ముళ్ల కంపలు వేసి మహిళలు, గ్రామస్తులు నిరసన తెలిపారు. పోలీసులకు, గ్రామస్తులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఓ మహిళ సృహతప్పి పడిపోయింది. మైలారం గ్రామస్తులకు, రైతులకు మద్దతు తెలిపినందుకు ప్రొఫెసర్ హరగోపాల్ పలు సంఘాల నాయకులతో కలిసి వెళ్లగా పోలీసులు వారిని అక్రమంగా అరెస్ట్ చేశారు.

కాగా, మాట తప్పి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై అన్ని వర్గాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నా ళ్లు ప్రభుత్వానికి, ప్రజలకు, ప్రతిపక్షాలకు వారధిలా ఉన్న హరగోపాల్ వంటి వ్యక్తులను అరెస్ట్ చేయడాన్ని యావత్ ప్రజానీకం ఖండించింది.

సూర్య
తెలుగు దిన పత్రిక
మంగళవారం 21 జనవరి 2025




# హార్దిక్ పాండ్యాతో హెడ్‌కోచ్ గంభీర్ చర్చ..!



కోల్‌కతా వేదికగా ఇంగ్లాండ్ తో టీమిండియా ఈ నెల 22న తొలి టీ20 మ్యాచ్‌లో తలపడనున్నది. ఈ మ్యాచ్ కోసం టీమిండియా ఆటగాళ్లు ఈడెన్ గార్డెన్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్నారు. మరోవైపు భారత జట్టు హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ ఆల్ రౌండర్ హార్దిక్ ప్యాండా దాదాపు గంటసేపు ఇద్దరూ మాట్లాడుతూ కనిపించారు. ఇద్దరూ నెట్స్‌కు దూరంగా సుదీర్ఘంగా మాట్లాడుకున్నారు. చాంపియన్స్ ట్రోఫీ లో టీమిండియా వైస్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా పేరును హెడ్‌కోచ్ గంభీర్ సూచించినట్లు వార్తలు వచ్చాయి. ఈ సమయంలోనే ఇద్దరు మాట్లాడుకోవడం హాట్ టాపిక్‌గా మారింది. అయితే, వన్డే జట్టు వైస్ కెప్టెన్ బాధ్యతలను శుభ్‌మాన్ గిల్‌కు టీమ్ మేనేజ్‌మెంట్ అప్పగించింది.చాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టును శనివారం ప్రకటించిన విషయం తెలిసిందే. సెలక్షన్ కమిటీ దాదాపు మూడు గంటల పాటు సమావేశమైంది. భేటీలో జట్టు విషయంలో సెలెక్టర్ల మధ్య ఏ అంశంపై ఏకాభిప్రాయం కుదరలేదని ప్రచారం జరిగింది. 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత హార్దిక్ టీ20 జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. గతేడాది సూర్యకుమార్ యాదవ్‌కు బాధ్యతలు ఇచ్చారు. ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌కు అక్షర్ పటేల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక కాని సంజు సామ్సన్‌తో కూడా గంభీర్ మాట్లాడడం కనిపించింది. టీ20 సిరీస్‌కు వికెట్ కీపర్‌గా ఎంపికైన శాంసన్.. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక దాదాపు ఖాయమైందని.. కోచ్ గంభీర్ సైతం అతని వైపు మొగ్గు చూపినట్లుగా వార్తలు వచ్చాయి.

# అందరి చూపు ట్రంప్‌పైనే..

## ఫ్లాట్‌గా బంగారం.. స్వల్పంగా తగ్గిన వెండి..!



అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారంపై ఇన్వెస్టర్లందరూ దృష్టిని కేంద్రీకరించారు. ఫలితంగా దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,000 వద్ద ఫ్లాట్‌గా ఉంది. శుక్రవారం బులియన్ మార్కెట్‌లో రూ.700 వృద్ధితో రూ.82,000లకు చేరుకుంది. 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.81,600 వద్ద ఫ్లాట్‌గా కొనసాగింది. గతేడాది అక్టోబర్ 31న 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,400లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. దాంతోపాటు 99.5శాతం స్వచ్ఛత గల బంగారం పది గ్రాములు ధర రూ.82 వేలు పలికింది. మరోవైపు కిలో వెండి ధర రూ.500 పతనమై రూ.93,000 వద్ద నిలిచింది. శుక్రవారం కిలో వెండి ధర రూ.93,500వద్ద ముగిసింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్స్ తులం బంగారం ధర రూ.62 తగ్గి రూ.78,961లకు చేరుకుంది. మరోవైపు కిలో వెండి మార్చి కాంట్రాక్స్ ధర రూ.202 పతనమై రూ.91,400 వద్ద స్థిర పడింది.అంతర్జాతీయ మార్కెట్‌లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 0.09 శాతం తగ్గి 2,746.30 డాలర్లు పలికింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణం చేయనున్న నేపథ్యంలో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో బంగారం ధర 2750 డాలర్ల దిగువన ట్రేడయిందని కోటక్ సెక్యూరిటీస్ పేర్కొంది. మరోవైపు, సిల్వర్ కామెక్స్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 0.13శాతం పతనంతో 31.10 డాలర్లకు చేరుకుంది. అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో జనవరి నెలలో బంగారం ధర మూడు శాతానికి పైగా, వెండి ఏడు శాతానికి పైగా పెరిగింది. డాలర్ ఇండెక్స్ బలహీన పడినా, యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గించినా బంగారం ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయి.

# రిషభ్ పంత్‌పై సంజీవ్ గోయెంకా ప్రశంసల జల్లు



టీమిండియా వికెట్ కీపర్, లక్నో సూపర్ జెయింట్స్ నయా కెప్టెన్ రిషభ్ పంత్‌పై ఆ జట్టు ఓనర్ సంజీవ్ గోయెంకా ప్రశంసల జల్లు కురిపించాడు. ఐపీఎల్ చరిత్రలోనే రిషభ్ పంత్ అత్యుత్తమ కెప్టెన్‌గా నిలుస్తాడని ఆకాంక్షించాడు. అప్‌కమింగ్ ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా రిషభ్ పంత్ వ్యవహరిస్తాడని సంజీవ్ గోయెంకా అధికారికంగా ప్రకటించాడు. కోల్‌కతా వేదికగా జరిగిన ఓ కార్యక్రమంలో సంజీవ్ గోయెంకా ఈ విషయాన్ని వెల్లడించాడు. ఈ కార్యక్రమంలో పంత్ కూడా పాల్గొన్నాడు. గత సీజన్ వరకు ఢిల్లీ క్యాపిటల్స్ సారథిగా వ్యవహరించిన రిషభ్ పంత్.. మెగా వేలానికి ముందు ఆ జట్టును వీడాడు. గతేడాది నవంబర్‌లో జరిగిన మెగా వేలంలో రిషభ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ రూ. 27 కోట్ల ఆల్ టైమ్ రికార్డ్ ధరకు కొనుగోలు చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ ఆర్‌టీఎమ్ కార్డ్ ఉపయోగించడంతో లక్నో భారీ ధరకు బిడ్ వేసి దక్కించుకుంది. అందరూ ఊహించినట్లుగానే అతనికే సారథ్య బాధ్యతలు అప్పగించింది. దాంతో లక్నో సూపర్ జెయింట్స్ సారథిగా ఎంపికైన నాలుగో ఆటగాడిగా రిషభ్ పంత్ నిలిచాడు. అతని కన్నా ముందు కేఎల్ రాహుల్, కృనాల్ పాండ్యా, నికోలస్ పూరన్ ఆ జట్టును నడిపించారు. గత సీజన్ వరకు రాహుల్ లక్నోను నడిపించాడు. అతని గైర్హాజరీలో కృనాల్ పాండ్యా, నికోలస్ పూరన్‌లు సారథ్య బాధ్యతలు చేపట్టారు.అయితే గత సీజన్ సందర్భంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఎదురైన ఘోర పరాజయంతో తీవ్ర అసహనానికి గురైన సంజీవ్ గోయెంకా.. మైదానంలోనే అందరు చూస్తుండగానే రాహుల్‌పై గట్టిగా అరిచాడు. ఈ వ్యవహారంపై సర్వత్రా విమర్శలు చెలరేగాయి. ఆ తర్వాత గోయెంకా దిద్దుబాటు చర్యలు చేపట్టినా.. ఆ జట్టులో కొనసాగేందుకు కేఎల్ రాహుల్ ఆసక్తి చూపలేదు. దాంతో ఆ జట్టు భారీ ధరను వెచ్చించి రిషభ్ పంత్‌ను కొనుగోలు చేసింది. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు మూడు సీజన్లలో పంత్ సారథిగా వ్యవహరించాడు. ఐపీఎల్ 2021లో ఢిల్లీ టేబుల్ టాపర్‌గా నిలిచింది. కానీ ఫైనల్ చేరలేకపోయింది. ఐపీఎల్ 2022, ఐపీఎల్ 2024 సీజన్‌లో మాత్రం దారుణంగా విఫలమైంది. రోడ్డు ప్రమాదంతో పంత్ ఐపీఎల్ 2023 సీజన్ ఆడలేదు. 2016లో ఐపీఎల్ అరంగేట్రం చేసిన పంత్... అప్పటి నుంచి ఢిల్లీ క్యాపిటల్స్‌కే ఆడాడు. 110 మ్యాచులు ఆడి 35.31 సగటుతో 3,284 రన్స్ సాధించాడు. అందులో ఓ శతకం, 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# రంజీ ట్రోఫీ ఆడేందుకు ఇద్దరు స్టార్ ఆటగాళ్లు రెడీ



రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ సంసిద్ధం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్.. ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ ఆడేందుకు సిద్ధమయ్యారు. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఫిబ్రవరి 6 నుంచి ప్రారంభం కానుంది. టీ20 ఫార్మాట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించగా.. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌కు యశస్వి జైస్వాల్‌ను ఎంపిక చేయలేదు. దాంతో ఈ ఇద్దరు స్టార్ ఆటగాళ్లు రంజీ ట్రోఫీ ఆడేందుకు రెడీ అయ్యారు. అందుబాటులో ఉన్న టీమిండియా ఆటగాళ్లు కచ్చితంగా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ నిబంధన పెట్టడంతో ఈ స్టార్ ఆటగాళ్లు ముంబై తరఫున బరిలోకి దిగుతున్నారు. జనవరి 23(గురువారం) నుంచి జమ్ము కశ్మీర్‌తో జరిగే మ్యాచ్‌కు ఈ ఇద్దరు స్టార్ ఆటగాళ్లు అజింక్యా రహానే సారథ్యంలో ఆడనున్నారు. ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగే ముంబై జట్టును ముంబై క్రికెట్ అసోసియేషన్ సోమవారం ప్రకటించింది. రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ రాకతో యువ ఓపెనర్ పృథ్వీ షా జట్టులో అవకాశాన్ని అందుకోలేకపోయాడు. ఫిట్‌నెస్ సమస్యలతో పాటు పేలవ ఫామ్‌తో బాధపడుతున్న అతన్ని సెలెక్టర్లు పట్టించుకోలేదు. 10 ఏళ్ల క్రితం 2015లో రోహిత్ శర్మ చివరిసారిగా రంజీ ట్రోఫీ ఆడాడు. ఇటీవల ముగిసిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ శర్మ దారుణంగా విఫలమయ్యాడు. మూడు మ్యాచ్‌లు ఐదు ఇన్నింగ్స్‌ల్లో 31 పరుగులు మాత్రమే చేశాడు. దాంతో అతనిపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. ఈ పేలవ ప్రదర్శన నేపథ్యంలోనే టీమిండియా ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ రూల్ తీసుకొచ్చింది. అయితే కిక్కిరిసిన షెడ్యూల్ కారణంగానే తాము దేశవాళీ క్రికెట్ ఆడలేకపోయామని రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో బరిలోకి దిగే భారత జట్టును ప్రకటించిన అనంతరం రోహిత్ శర్మను రంజీ ట్రోఫీ గురించి ప్రశ్నించగా.. తనదైన శైలిలో బదులిచ్చాడు. తాము మనుషులమేనని, రిఫ్రెష్ అయ్యి.. ప్రశాంతంగా ఆటపై ఫోకస్ పెట్టేందుకు బ్రేక్ కావాలన్నాడు. 2019 నుంచి తాను రెగ్యులర్‌గా టెస్ట్ క్రికెట్ ఆడుతున్నానని చెప్పిన రోహిత్.. అప్పటి నుంచి తీరిక లేని షెడ్యూల్‌తో గడిపామని చెప్పాడు.



# న్యూజిలాండ్

## నైజీరియా సంచలన విజయం

**పటిష్ఠమైన న్యూజిలాండ్? ను మట్టికరిపించిన పసికూన**

క్రికెట్?లో హిస్టరీలో సంచలన విజయం నమోదైంది. వరల్డ్? క్రికెట్?లో అత్యంత పటిష్ఠమైన న్యూజిలాండ్? జట్టును పసికూన నైజీరియా ఓడించింది. 2025 మహిళల అండర్-19 వరల్డ్?కప్?లో భాగంగా తాజాగా న్యూజిలాండ్?తో జరిగిన మ్యాచ్?లో నైజీరియా అమ్మాయిల జట్టు 2 పరుగుల స్వల్ప తేడాతో నెగ్గి చరిత్ర సృష్టించింది. దీంతో నైజీరియా అమ్మాయిల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. సంతోషంతో కేరింతలు కొడుతూ మైదానం అంతటా తిరిగి సంబరాలు చేసుకున్నారు. మలేసియా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో సోమవారం న్యూజిలాండ్-నైజీరియా జట్లు తలపడ్డాయి. అయితే ఈ మ్యాచ్?కు వర్షం తీవ్ర అంతరాయం కలిగించింది. దీంతో 20 ఓవర్లు సాగాల్సిన ఆటను నిర్వాహకులు ఇరువైపులా 13 ఓవర్లకు కుదించారు.

# బుమ్రా తెరవెనుక వచ్చి ఆడాలనుకుంటున్నారు




ముంబైలో కోల్డ్‌ప్లే మ్యూజిక్ బ్యాండ్ నిర్వహించిన కన్సర్ట్ భారత క్రికెట్ అభిమానులకు ప్రత్యేకంగా నిలిచింది. బ్రిటిష్ రాక్ బ్యాండ్ ప్రధాన గాయకుడు క్రిస్ మార్టిన్, ప్రదర్శన సమయంలో భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గురించి ప్రస్తావిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "స్కై ఫుల్ ఆఫ్ స్టార్స్" పాట సమయంలో క్రిస్ మార్టిన్ అకస్మాత్తుగా జస్ప్రీత్ బుమ్రా పేరును ప్రస్తావిస్తూ, "మేము ప్రదర్శనను ముగించాలి, ఎందుకంటే బుమ్రా తెరవెనుక వచ్చి ఆడాలనుకుంటున్నారు," అని జోక్ చేశారు. అతను మరింతగా మాట్లాడుతూ, "అతను ఇప్పుడు నాకు బుమ్రా బౌలింగ్ చేయాలి," అని చమత్కరించి ప్రేక్షకులను మురిపించాడు. ఈ వ్యాఖ్యలతో ప్రేక్షకులు ఉత్సాహంగా చప్పట్లు కొట్టారు. ఇదే కాకుండా క్రిస్ మార్టిన్ తన హిందీ వ్యాఖ్యలతో ఆకట్టుకున్నాడు, "శుక్రియా" అంటూ ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేశాడు. ఒక ప్లకార్డు నుండి "జై శ్రీ రామ్" అని చదవడం ద్వారా మార్టిన్ అభిమానులను మరింత ఉత్సాహపరిచాడు. కోల్డ్‌ప్లే భారత పర్యటన జనవరి 18న ముంబైలో ప్రారంభమైంది. ముంబైలో మూడు రోజులు ప్రదర్శనలు ఇచ్చిన తర్వాత, బ్యాండ్ జనవరి 25, 26 తేదీల్లో అహ్మదాబాద్ నరేంద్ర మోడీ స్టేడియంలో ప్రదర్శనలు ఇవ్వనుంది. జనవరి 26న డిస్నీం హాట్‌స్టార్ ద్వారా ఈ కన్సర్ట్ ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. కోల్డ్‌ప్లే ప్రదర్శనల్లో జస్ప్రీత్ బుమ్రా పేరు ప్రస్తావన పలు ఆసక్తికర వ్యాఖ్యలకు దారితీసింది. క్రిస్ మార్టిన్ మాట్లాడుతూ, "బుమ్రా ప్రపంచంలో నంబర్ 1 బౌలర్. అతని కోసం ప్రేమతో, ప్రపంచానికి అతని గొప్పతనాన్ని చూపాలని మేము అనుకుంటున్నాము," అని పేర్కొన్నారు. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో బుమ్రా తీసిన వికెట్ల క్లిప్‌ను స్క్రీన్‌పై ప్రదర్శించి, అతనిపై ఉన్న అభిమానాన్ని వ్యక్తపరిచారు. జస్ప్రీత్ బుమ్రా భారత క్రికెట్ జట్టు ప్రముఖ ఫాస్ట్ బౌలర్‌గా గుర్తింపు పొందాడు. అతని ప్రత్యేకమైన బౌలింగ్ శైలి, వేగం, యార్కర్‌లు, ఒత్తిడిలో చక్కటి ప్రదర్శనల ద్వారా ప్రపంచ క్రికెట్‌లో ప్రాధాన్యత పొందాడు. జస్ప్రీత్ బుమ్రా తన కెరీర్‌లోనే కాకుండా ప్రపంచ క్రికెట్‌లో కూడా నెంబర్ 1 ఫాస్ట్ బౌలర్‌గా పేరుపొందాడు. అతని పట్టుదల,

# భారీ అంచనాలు పెంచుతున్న తండేల్

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య -సాయిపల్లవి కాంబోలో సినిమా వస్తుందంటే క్రేజ్ ఎలా ఉంటుందో తెలిసిందే. ఇప్పటికే లవ్ స్టోరీతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ స్టార్ యాక్టర్లు ప్రస్తుతం తండేల్‌లో నటిస్తున్నారు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రం చందూ మొండేటి డైరెక్షన్‌లో తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ మూవీ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. అయితే తాజాగా మరో క్రేజీ నిర్ణయాన్ని తీసుకున్నారన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. తండేల్ మలయాళం వెర్షన్‌ను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తుండగా.. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన కూడా ఉండబోతుందట.

సాయిపల్లవికి మలయాళంలో సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఒకవేళ ఇదే నిజమైతే తండేల్ సినిమాకు మాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళ్లు పెరుగుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. తండేల్ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన బుజ్జి తల్లి సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న తండేల్ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.




# షూటింగ్‌లో ప్రమాదం



బాలీవుడ్ నటుడు అర్జున్ కపూర్‌కి నిర్మాత రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీకి షూటింగ్‌లో ప్రమాదం జరిగింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ ఆలస్యంగా వెల్లడించింది. అర్జున్ కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మేరే హస్బెండ్‌కి బీవీ'. ఈ సినిమాను రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుండగా.. షూటింగ్‌లో సెట్ పైకప్పు కూలిపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో అర్జున్ కపూర్‌తో పాటు నిర్మాత జాకీ భగ్నానీకి గాయలు అయినట్లు సమాచారం. ఈ ప్రమాదంపై ఫెడరేషన్ అఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్ అధ్యక్షుడు తివారీ స్పందిస్తూ షూటింగ్‌లో సెట్ పైకప్పు కూలిపోవడంతో ఈ ఘటన జరిగినట్లు వెల్లడించాడు. ఈ ఘటన జరిగి రెండు రోజులు అయ్యిందని.. అదృష్టవశాత్తూ, ఎవరూ తీవ్రంగా గాయపడలేదని తెలిపాడు.

# మంచి బిజినెస్‌మన్ బిగ్‌బీ

## రూ. 31 కోట్లకు కొని రూ. 83 కోట్లకు ఫ్లాట్ అమ్మిన్ అబితాబ్‌బచ్చన్



బాలీవుడ్ స్టార్ యాక్టర్ అమితాబ్ బచ్చన్ ఓ వైపు సినిమాలు చేస్తూనే.. మరోవైపు బిజినెస్‌లో కూడా తనదైన స్ట్రాటజీతో ముందుకెళ్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా తన అపార్ట్‌మెంట్‌ను భారీ మొత్తానికి అమ్మి మంచి లాభాలు గడించి వార్తల్లో నిలిచాడు బిగ్ బీ. బిగ్ బీ గత జనవరిలో ముంబైలోని ఓషివారా ప్రాంతంలోని తన అపార్ట్‌మెంట్‌ను విక్రయించగా.. తన పెట్టుబడిలో భారీగా అప్రిషియేషన్ పొందారు. అమితాబ్ బచ్చన్ 2021లో ఈ డూప్లెక్స్ అపార్ట్‌మెంట్‌ను రూ.31 కోట్లకు కొనుగోలు చేసి.. ఇప్పుడు దాన్ని రూ.83 కోట్లకు విక్రయించాడు. ముంబైలోని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ స్క్వేర్ యార్డ్స్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ పత్రాలతో సహా ఈ వివరాలను పొందుపరిచింది. ఒషివారా పశ్చిమ ముంబై సమీపంలోని లోఖండ్‌వాలా కాంప్లెక్స్ లొకేషన్‌లో ఈ అపార్ట్‌మెంట్ ఉంది. ది అట్లాంటిస్ ఏరియాలో క్రిస్టల్ గ్రూప్ అభివృద్ధి చేసిన ఈ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌లో 4,5,6 బీహెచ్‌కే అపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. ఐజీఆర్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ప్రకారం ఈ డూప్లెక్స్ అపార్ట్‌మెంట్‌ను 5,704 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. ఇందులో 5,185.62 చదరపు అడుగులు కార్పెట్ ఏరియా, ఆరు కారు పార్కింగ్ స్థలాన్ని కలిగి ఉంది. ఈ అపార్ట్‌మెంట్ లావాదేవీలకు స్టాంప్ డ్యూటీ పేమెంట్ రూ.4.98 కోట్లుకాగా.. రిజిస్ట్రేషన్ ఛార్జీలు రూ.30 వేలుగా పేర్కొన్నారు. డాక్యుమెంట్స్ ప్రకారం బిగ్ బీ ఈ అపార్ట్‌మెంట్‌ను 2021 ఏప్రిల్‌లో రూ.31 కోట్లకు కొనుగోలు చేయగా.. ప్రస్తుతం రూ.83 కోట్లకు అమ్మారు. అంటే రూ.52 కోట్లు లాభం అన్నమాట. ఇది విలువపరంగా 168 శాతం గణనీయంగా పెరిగింది. బిగ్ బీ ఈ అపార్ట్‌మెంట్‌ను నటి కృతిసనన్‌కు నవంబర్ 2021లో అద్దెకు కూడా ఇచ్చాడని తెలిసిందే. మొత్తానికి తనదైన స్ట్రాటజీతో లాభాలు గడిస్తూ బిజినెస్ ప్లాన్స్‌లో చాలా మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాడు బిగ్ బీ.



# బిగ్‌బాస్ షోకు గుడ్‌బై చెప్పిన కన్నడ హీరో

హాలీవుడ్ షో బిగ్ బ్రదర్‌కి మాతృకగా వచ్చిన బుల్లితెర రియాలిటీ షో బిగ్ బాస్‌కి ఇండియా అంతటా ఫ్యాన్స్ ఉన్న సంగతి తెలిసిందే. తెలుగు, హిందీలోనే కాకుండా తమిళం, కన్నడలోను ఈ షో టాప్ రియాలిటీ షోలలో ఒకటిగా నిలిచింది. అయితే కన్నడ బిగ్ బాస్ షోకి సంబంధించి హోస్ట్‌గా చేస్తున్న స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఈ షోకి తాను ఇకపై హోస్ట్‌గా చేయనని వెల్లడించాడు. ఈ సందర్భంగా ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. కన్నడలో బిగ్‌బాస్ షో స్టార్ట్ అయినప్పటి నుంచి హోస్ట్‌గా కిచ్చా సుదీప్ ఉన్నాడు. 2013లో ఈ షో స్టార్ట్ అవ్వగా.. ఇప్పటివరకు 11 సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకుంది. ఇందులో 11 సీజన్‌లకు సుదీప్ హోస్ట్‌గా వ్యవహరించి ప్రేక్షకులను అలరించాడు. అయితే ఈ స్టార్ నటుడు తాజాగా కన్నడ బిగ్ బాస్‌కి దూరమవుతున్నట్లు ప్రకటించాడు. ”గత 11 సీజన్ల నుంచి నేను ఇష్టంతో పాటు ఎంజాయ్ చేసిన కార్యక్రమం బిగ్‌బాస్. ఈ షోకి హోస్ట్‌గా చేసిన నాపై మీరు చూపించిన ప్రేమకి ధన్యవాదాలు. త్వరలో జరుగనున్న ఫినాలేతో బిగ్ బాస్‌తో నా ప్రయాణం ముగుస్తుంది. వ్యాఖ్యతగా నా శక్తి మేరకు మీ అందరినీ ఎంటర్‌టైన్ చేశానని ఆశిస్తున్నాను. ఇది మరపురాని ప్రయాణం, నాకు సాధ్యమైనంతవరకూ ఉన్నతంగా దీనిని కొనసాగించా. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన కలర్స్ కన్నడ టీవీకి వారికి ధన్యవాదాలు.

# మీనాక్షికి ఫస్ట్ క్రష్ అతడే



సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో హిట్టు అందుకొని వరుస హిట్లతో ఇండస్ట్రీలో దూసుకుపోతున్న స్టార్ హీరోయిన్ మీనాక్షి చౌదరి. అయితే తను ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచినప్పటి నుండి ఎవరో ఒక హీరోతో డేటింగ్ లో ఉందని, ఇంకో హీరోతో పెళ్లి అని ఎదో ఒక పుకార్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఇంతకీ మీనాక్షి లైఫ్ లో లవ్ ఉందా? ఆమెకు ఎవరంటే ఇష్టం? వీటిపై ఆమె ఏమన్నారు అంటే.. తనపై వస్తున్న రూమర్స్ ని ఖండిస్తూనే మీనాక్షి తన లవ్ లైఫ్ గురించి చెప్పేసింది. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. “ ప్రస్తుతం అయితే నా ఫోకస్ అంత సినిమాలపైనే ఉంది. స్కూల్ లేదా కాలేజీలో స్టూడెంట్స్ కు కచ్చితంగా టీచర్లపై క్రష్ ఉంటుంది. నాక్కూడా అలాంటిదే ఉంది. నేను 9వ తరగతి చదువుతున్నప్పుడు నా క్లాస్ లో ఓ టీచర్ అంటే చాలా ఇష్టం. టోటల్ క్లాస్ మొత్తం అతడ్ని ఇష్టపడేది. నాకైతే ఇంకా ఎక్కువ ఇష్టం. అదే నా ఫస్ట్ క్రష్ అండ్ లవ్.” అంటూ తన ఫస్ట్ క్రష్ ని రివీల్ చేసింది. మాటలు కొనసాగిస్తూ.. “ నాకు ఆ తర్వాత మళ్లీ ప్రేమలో పడేంత టైమ్ దొరకలేదు. మరీ ముఖ్యంగా మెడిసిన్ చదువు వల్ల ప్రేమకు పూర్తిగా దూరమయ్యాను. కాలేజీ లైఫ్ లో ఎలాంటి లవ్ లేదు. చదువుతోనే సరిపోయింది. పైగా మెడికల్ కాలేజీ కదా ఒత్తిడి చాలా ఎక్కువగా ఉండేది. ఎప్పుడూ చదువే. ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత కూడా నేను ఎవరి ప్రేమలో పడలేదు. కెరీర్ పై మాత్రమే ఫోకస్ పెడుతూ వస్తున్నాను. ఇప్పుడిప్పుడే సెటిల్ అవుతున్నకాబట్టి ప్రేమ, పెళ్ళికి టైమ్ ఉంది. ప్రస్తుతానికి సినిమాలే నా లోకం” అంటూ ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com